SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

గంగాధరకవి

శ్రీరమణిమనోహారశతకము

చెన్నపురి, 1927

Gaṅgādharakavi

Śrīramaṇimanōharaśatakamu

Cennapuri, 1927

Record no. 668

SUNDARAYYA VIGNANA KENDRAM

1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

గంగాధరకవి.

శ్రీరమణిమనోహరశతకము / గంగాధరకవి కృతము.- చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, 1927.

80 p. ;16 cm.

Record no. 668

Gaṅgādharakavi.

Śrīramaṇimanōharaśatakamu / Gaṅgādharakavi kṛtamu.- Cennapuri : Vāviḷla Rāmasvāmiśāstrulu aṃḍ Sans, 1927.

80 p. ;16 cm.

Record no. 668

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB Date filming began: 25 January, 2006

శ్రీరస్తు

రమణీమనోహరశతకము

సి.గ.షి. గాధరకవి కృతము.

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్
మదరాసు - 1.
వారిచే ప్రకటితము.

 [Price Rs. 0-25

శ్రీ రస్తు.

శ్రీరమణీమనోహరశతకము.

గంగాధరకవికృతము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచేఁ బ్రకటితము.

1927.

Printed at
the 'VAVILLA' Press,
MADRAS.—1927.

పీఠిక.

ఈశతకము రచించినకవి గంగాధరుఁడు. ఆపస్తంబసూత్రుఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. కవినిగూర్చిన చరిత్రాంశ మింతవఱకె శతకమందలి 2౮౨-వ పద్యము వలనఁ దెలియుచున్నది. శతకకవులచరిత్రములో నింకొకగంగాధరుఁడు కలఁడు. ఆతఁడు వీరశైవుఁడు గాన నీకవికి నాతని కెట్టిసంబంధము లేదు. కీరవాణి శతకము రచించినగంగాధరకవి యొకఁడు కలఁడు. అతఁడు పట్టాభిరామామాత్యునకు రాజమ్మకుఁగుమారుఁడు. ఆపస్తంబసూత్రుఁడు. కవితాధోరణిలో నిరువురికిఁ బోలికలు గలవు. ఈ రెండుశతకములును పిఠాపురసంస్థానమునందె లభించినవి. రెంటియందును సమానముగా భాషాలోపములు కలవు గానకీరవాణి శతకము, శ్రీరమణీమనోహరశతకము రచించినగంగాధరు లొకఁడె యని తలంపవచ్చును. కీరవాణిశతకము శృంగారసీసపద్యములు ౧౦౧ కలది. అందు వ్యాకరణలోపములున్నను భావలోపములు లేవ

నియే చెప్పవచ్చును. శృంగారశతకసంపుటములో నది ముద్రణము కానున్నది. శ్రీరమణీమనోహరశతకము కవి కాలము తీరినపిమ్మట రచించెను. ఈశతకము రచించునాఁటికిఁ గవిభార్య గతించెను. గృహము ఋణములపాలయ్యెను. జ్ఞాతులు క్షేత్రముల హరించిరి. దరిద్రావస్థ తరింపఁజాలక సంపదల నిమ్మని మోక్ష మిమ్మని విష్ణుమూర్తిని బ్రార్థించుచు నెంతకుఁ దనివి చెందక తనసోదనంతయు మూఁడువందలపద్యములలోఁ జెప్పుకొనెను. కొన్నిపద్యములలోఁ గేవల భగవద్గుణాభివర్ణనముమాత్రమె గావించెను. పద్యములందు భక్తిరసము స్ఫుటముగాఁ గలదుగాని భాషాదోషములు మిక్కుటముగాఁ గలవు. శబ్దలోపములు సంధిలోపములు యతిప్రాసలోపములు గూడఁ గలవు. కాలముతీఱిన ముదుసలితనమునందుఁ గూడ నీకవి కవితావిషయమున నేర్పు సంపాదింపఁ జాలకపోయెను.

కవికాలము గ్రహించుటకుఁ దగునాధారము లీశతకమున లేవు. కవిస్తుతిలో దిమ్మకవిని జెప్పెను. పుసులూరి సోమరాజు రచించిన నందనందనశతకము

లోని "నీచక్కఁదనంబుఁ జూపమనసైనది చూపుము" అనుమకుటమును శ్రీరమణీమనోహరశతకమునందుఁ బలుతావులఁ జేర్చికొనెను. దీనిబట్టిచూడ నీశతకము ఒకశతాబ్దమునకంటెఁ బూర్వము రచింపఁబడినది కాదని నిశ్చయింపవచ్చును. కవినివాసము సరియగు జీవితకాలము సహేతుకముగ నెవ్వరేని యెఱింగింతురేని ముందు ముద్రణమునందుఁ జేర్చి కృతజ్ఞుల మగుదుము. శ్రీవావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులుగారికి శ్రీపిఠాపురము సంస్థానాధీశ్వరు లొసంగిన వ్రాఁతప్రతి నాధారముఁ జేసికొని కవిభావానుకూలములగు స్వల్పలోపములుమాత్రము సవరించి ముద్రణమునకుఁ బ్రత్యంతరము సిద్ధపఱచితిమి. కవి భాషాపరిజ్ఞానము లేనివాఁడగుటచే నుపయోగించినలోపములు సవరింపరానివగుటచే నటులె యుంచితిమి. భక్తిరసోద్బోధకమగు నీశతక మాంధ్రమహాజనుల యాదరణపాత్రము కాఁగలదని విశ్వసింతుము.

ఇట్లు భాషాసేవకులు,

నందిగామ.
1-6-26.

శేషాద్రిరమణకవులు,
శతావధానులు

శుభమస్తు.

శ్రీరమణీమనోహరశతకము.

ఉ. శ్రీరమణీయహృజ్జలజసేవితము న్నిగమార్థపూర
ము, న్ఫారితరంగ మంగళనభోధుని కెల్లను నాల
వాలముఁ, సారమరందవిస్ఫురితసారసమా భవ
దంఘ్రియుగ్మముఁ, గోరి భజింతు నెమ్మదిని గూరి
మి శ్రీరమణీమనోహరా. 1

చ. పరమతపఃప్రపూర్ణుల కపారధనంబగు నిత్యమం
గళ, స్ఫురదరవింద సుందర విశుద్ధచరిత్రవిలాస
పూరముఁ, వరకమలామనోబ్జశుభవర్ధనము న్భవ
దంఘ్రియుగ్మముఁ, గురుతుగ నెమ్మదిం దలంతుఁ
గూరిమి శ్రీ... 2

ఉ. ఘోరతరాఘమత్తగజకోటి హరింప హరిద్వ
యంబు సం, సారమహాంధకారఘనసార మడంప
దివాకరప్రభల్, భూరియజాండకోటులను బ్రోవఁ
గ దిక్కగు నీపదంబు లేఁ, గోరి భజింతు నెమ్మ
దిని గూరిమి శ్రీ... 3

ఉ. నీమహనీయమూర్తిరుచి నేఁ గనఁ గోరి మహాను
రాగి నై, శ్యామలకోమలాంగ మది సన్నుతిఁ జే
సిన గావదేమి నా, నోముఫలంబు లెవ్విధము
నుండెనొ నేమిఁక సేయువాఁడనో, కాముని గ
న్నతండ్రి నను గావర శ్రీ... 4

ఉ. నీకును నర్పితంబుగను నేఁ గృతి సేయఁదలంచి
పద్యముల్, జేకొని వ్రాయఁబూని నను జిత్తము
లో బెగడందుశబ్దముల్, రాకడ లక్ష్మణాదికవి
లక్షణముల్ గడులేమి నింక నే, నేకొలఁదిన్
రచింతు దయ నేలుము శ్రీ... 5

చ. నిను నుతియింప నాతరమె నీరజనాభ సనందనా
దిస,న్మునులకు లేదు నేర్పు నిరుమాటిని గెల్వఁ
గలేని నేను నే, మని నుతియింతు నీచరితమం
తయు నేఁ గనలేదు విద్యచే, నను నెటు బ్రోచె
దీవు రఘునాయక శ్రీ... 6

చ. చదువఁగలేదు శాస్త్రములు చాలదు విద్య కవి
త్వరీతికిన్, బదపడి యొప్పులే నెఱుఁగఁ బ్రార్థనఁ
జేసితి నిన్ను వేడుకన్, సదమలనామతప్పులప
శబ్దము లెంచక గైకొనందగున్, ముదము దలి
ర్పఁగాఁ గృతి సమున్నతి శ్రీ... 7

చ. శతకము నూరుపద్యములసంఖ్యను జెప్పిరి సత్క
వీంద్రులో, వితతగుణాఢ్య నామదికి వేడుక

బుట్టె శతత్రయంబు బెం, పతులితభక్తిఁ జేసి
ప్రమదాతిశయంబున నీకు నిత్తు నా, వెత లతి
వేగఁ ద్రుంచుటకు వేడుక శ్రీ... 8

శా. మత్తేభంబులు చంపకంబులు మహామాధుర్యశా
ర్దూలముల్, బొత్తుల్ గూర్చినవృత్తముల్ వరు
స మేల్బొందంగఁ బద్యంబు లే,నిత్తున్భక్తిని జిత్త
జారి చెలికి న్నింపొందఁ బూదండగాఁ, గ్రొత్త
ల్జిత్తమునందు వెల్గివిరియ న్గోవర్ధనోద్ధారకా. 9

ఉ. రక్షణసేయు భక్తజనరక్షక నన్ను దయార్ద్రదృ
ష్టిచేఁ, గుక్షి నజాండకోటులను గోరిక బెంచెడు
నట్టినీకు నా, రక్షణ యెంత! మున్నుఁ గడురక్ష
యొనర్పవె దీనకోటుల, న్నక్షయతారకా రఘు
కులాగ్రణి శ్రీ... 10

ఉ. రామ సమస్తలోకనృపరాజిలలామ సురారిభం
డనో, ద్దామ ఘనాఘపర్వతవితానవిరామ వికుం
ఠధామ స, న్నామ సుభక్తకామ నిను నామది
జేర్చి భజింతుఁ గావు మో, శ్యామలకోమలాంగ
రఘుసత్తమ శ్రీ... 11

ఉ. రాజకులప్రదీప రతిరాజునుగన్న విశుద్ధరూప
ఘో, రాజిదశాననప్రముఖులం దునుమాడు
మహాత్స్వరూప వి,భ్రాజితదివ్యచాప సురపాలిత

కీర్తికలాప నిన్ను నే, పూజ యొనర్తుఁ బ్రోవు
రఘుపుంగవ శ్రీ... 12

చ. వరగుణభక్తలోల సురవందితపుణ్యలతాలవాల
శ్రీ, కరకమలావిలాసపరికల్పితపద్మభవాండజాల
భీ, కరకరవాలచక్రగదకార్ముకహస్తసుశీల నా
మదిఁ, గురుతుగ నిన్భజింతు నృపకుంజర శ్రీ
రమణీమనోహరా 13

ఉ. పాలితగోపబాల పరిపంథినృపాలహతానుకూల
శ్రీ, లోల దయాలవాల మునిలోకమనోరథసిద్ధి
లీల భూ, పాల యశోవిశాల యదుపాలనశీల
సుగానలోలన, న్నేలుము కీర్తిజాల కరినేలితి
శ్రీ... 14

ఉ. ఓరఘువీరధీర సుగుణోజ్జ్వల పర్వతధార శూర
ఘో, రారివిభంగ మంగళఖగాధిపవాహపదాబ్జ
గంగ భూ, భారవిలాసహాస ఘనపండిత శ్రీరమ
ణీసుహాస నే, నేర నుతింప నిన్నుఁ గృపనేలర శ్రీ.

చ. పరుఁడనుగాను భక్తజనపాలక పాలితగోపబాల
కా, నరసఖ పద్మనాభ కరుణారసపూరితహృత్స
రోజ నీ, కరుణదలిర్ప నన్ను సముఖంబుగ బ్రోచి
వరం బొసంగు నీ, కరమర లేలనయ్య వరదా
యక శ్రీ... 16

ఉ. డాయఁగరార భక్తవరదాయక వేగమె లోక
నాయకా, బాయఁగఁజాల నిన్ను భవబంధవిమో
చన పద్మలోచనా, నాయెడఁ గిల్బిషంబు దగునా
తగనా నిను వేఁడఁ బాడ శ్రీ, నాయక బ్రోవు
ప్రోవు కడునమ్మితి శ్రీ... 17

ఉ. కాటుకపర్వతంబు లనఁగాఁ బెనుపొందు మదీ
యపాపముల్, సూటి దూలంగి భస్మమయి చూ
ప్పు గనంబడకుండఁ బ్రోవవే, తేటగు నీదుతార
కము తేనియల స్గడుభక్తియుక్తి నా, నోటను
గ్రోలుసంతకును నొప్పగు శ్రీ... 18

ఉ. పామరుఁ డంచు నన్నుఁ గడు బాములఁ బెట్టఁ ద
లంచితేని నే, నేమియుఁ జేయువాఁడ మును నె
న్నినపాపులఁ బ్రోవలేదె నీ, నామసుధారసంబు
మదినాట దినంబు భజింప నింతనా, నోముఫలం
బు లివ్విధము లొప్పుట శ్రీ... 19

ఉ. అండజవాహ ఘోరదురితాటవిదాహ ఘునాభ
దేహ మా, ర్తాండకులోద్భవా ధరణిధర్మనిరూ
పణకృష్ణకేశవా, దండినిశాచరేంద్రకరతండవిఖం
డనకీర్తిమండనా, నిండగు వేడ్క బ్రోవు దయ
నెమ్మని శ్రీ... 20

చ. అగునగునయ్య దాసవరు లందఱిలో నను వేఱు
నేయ నీ, పగతుఁడ నంచుఁ గర్ణముల భాసిల

గంటలుగట్టు దానవుల్, విగతవిరోధివై పరము
వే యొసఁగం దగెనంత కొంతకుం,దగనటవయ్య
నీకృపకు ధన్యుఁడ శ్రీ... 21

చ. పిలచినఁ బల్కవింతమఱపేల చలం బది యేల
నీకెకా, వలచితి మ్రొక్కు లిచ్చితి సువాక్య
ములం దగఁ బ్రస్తుతించితిన్, దలఁపవు జానకీర
మణ ధర్మనిరూపణ కార్యకారణా, వలదు పరా
కు నాయెడ కృపావర శ్రీ... 22

ఉ. దారుణకష్టభూతచయదర్పవిదారణము న్వికుంఠ
ముం,ద్వారకవాటసంహారణదాయకము న్భవరో
గహారముల్, సారసనేత్ర నీభజన సారసమిత్త్రుని
కాంతిసారముల్,గోరెద హృత్సరోజమునఁ గూ
రిమి శ్రీ... 23

ఉ. కాంచనవస్త్రసంకలితకాయము కౌస్తుభరత్నశోభ
లే, లాంఛనముల్ యురంబునను లక్ష్మి పదంబు
ల గంగ సర్పమే, యొంచినపాన్పు నాకసమె యొ
కుక్కవఛత్రము నిన్నిగల్గు ని, న్నెంచదరం బె
యీభువిని నేరికి శ్రీ... 24

చ. సుతుఁడు విధాత మన్మథుఁడు సూనుఁడు గంగ
కుమారి ధాత్రి స,న్నుతిగల రత్నపీఠము వినో
దము సర్వజగంబులు న్మహో,న్నతినిగమార్థజాల

ము జనార్దన యేమికొఱంత నీకు నా, వెత లడఁ
గించి బ్రోచుటకు వేడుక శ్రీ... 25

చ. తలఁతును వ్యాసవాల్మికిసుదండుల మాఘుని గా
ళిదాసుని, న్వెలనుగ భాను భాస్కరుల వాసిగఁ
దిక్కన పోతరాజులన్, బిలహణు రామలింగ
మును బేర్మిని నన్నయ తిమ్మ పెద్దనన్, గొలుతు
సమస్తసత్కవుల గొప్పగ శ్రీ... 26

చ. జలజదళాక్ష నాయెడలఁ జాలు పరాకు; భవత్క
టాక్షమే, వలచితి వీడఁబోకు తగవా నగుబాటు
దలిర్ప నీకు నీ, సలలితరామనామబలసత్వముఁ
బెంపుఁ దొలంగ నీకుఁ గా,వలసినవాఁడ రక్షణ
యవశ్యము శ్రీ... 27

ఉ. రార దయాపయోధి దినరాజకులాగ్రణి రామ
చంద్ర రా, రార పరాత్పరా జగతి రాజకులం
బులు గొల్చుచుండఁగాఁ, గారణజన్మమెత్తి ఘన
కార్ముకదక్షుఁడవై నిశాటులం, జీరి వధించు
మానిజనజీవిత శ్రీ... 28

శా. రాకాచంద్రుని ధిక్కరించురఘువర్యా నీముఖాం
భోజమం, దాకాంక్షించి మునీంద్రసంఘము
త్వదీయాజ్ఞ న్భవద్ద్వారలై, యేకాంతంబున
నిన్నుఁ గూడిన ముదం బేపారఁ జిత్రక్రియ, న్వే
కారుణ్యమతిన్ రమించితివి నీవే కావె శ్రీవల్లభా.

ఉ. ఎక్కడ నుంటివయ్య యిఁక నేగతి నీవిట రాఁగ
దయ్య నా, దిక్కిటు జూడవయ్య కడుదీనుఁడనై
భవబంధనంబు చేఁ, జిక్కితి దీనిమాన్పఁగల
చేవయుఁ గల్గిన ధన్యు లెవ్వరుం, దక్కినవారు
లేరు నిను దక్కను శ్రీ... 30

ఉ. చక్కనివాఁడ వంచు నెఱజాణ వటంచు జగం
బులోనఁ బెం, పెక్కినవాఁడ వంచుఁ గరి నేలితి
వంచు దయాబ్ధి వంచుఁ బె, న్మక్కువఁ జిక్కె
నామదికి మాధవ శ్రీధర శ్రీనివాస నీ, చక్కద
నంబుఁ జూపు మనసాయెను శ్రీ... 31

ఉ. చిక్కితిమంచు గోపికలు జేరి భజింప ముదంబు
తోడ నా,చక్కెరబొమ్మల న్గుసుమసాయకసంగర
మందు వేడ్కఁ బెం, పెక్కఁగఁ గ్రీడసల్పి దయ
నేలిన గోపకుమార నాకు నీ, చక్కదనంబుఁ
జూపు మనసాయెను శ్రీ... 32

ఉ. అక్కరవచ్చె నాకు వినుమా కుసుమాయుధుఁ
గన్నతండ్రి మా, రెక్కడలేనిదేవర రమేశ
యదూద్వహా రాధికాపతీ, నిక్కము నీలమేఘ
రుచి నీనుచు శ్రీకరమై జెలంగు నీ, చక్కదనంబుఁ
జూపు మనసాయెను శ్రీ... 33

ఉ. మ్రొక్కిన గోపసుందరుల మోహరసాంబుధి
నోలలార్చి పె, న్మక్కువ వారిమానధనమంత

హరించి ఘనంబు మించి యిం, కెక్కడ నీడులేని
వెలుఁ గెక్కిన నిక్కపు టొక్కసామి నీ,చక్క
దనంబుఁ జూపు మనసాయెను శ్రీ... 34

ఉ. ముక్కున ముత్యము న్నుదుట మొక్కపుఁగస్తురి
చుక్కబొట్టును, న్నెక్కువరైనవక్షమున నేర్ప
డు కౌస్తుభరత్నముం గరం, బక్కజమారఁ గంక
ణము భాసిలఁ బిల్లనగ్రోవితోడ నా, మక్కువ
దీరఁ గన్పడర మాధవ శ్రీ... 35

ఉ. మక్కువ నిన్నుఁ జూడ మది మాటికి మాటికిఁ
గోరుచుండె నే, దిక్కననుండి వత్తువని త్రిప్పని
చూడ్కుల నిక్కినిక్కి న, ల్దిక్కులుఁ జూచి వేస
రితి దీనతచే మదిగుందుచున్న నా, కెక్కడిదిక్కు
కావఁగదవే తగ శ్రీ... 36

ఉ. అక్కరదీర్తువో యనుచు నాసను నీపదపంకజా
తము, న్మిక్కిలి నమ్మి నెమ్మదిని మేలుఘటింప భజిం
పుచుండ నా, కెక్కడఁ గానరావె యిది యేమి
రయో రఘువీర తెల్పి నీ,చక్కదనంబుఁ జూపు
మనసాయెను శ్రీ... 37

శా. వేదాభ్యాసముచేసి శాస్త్రములు తా వెయ్యైనను
న్నేర్చిన, న్గోదావర్యను గృష్ణ గంగ యమునా
గాపైనకా వేరియుఁ, బాదాబ్జంబులు నొవ్వఁ

బోయినఫలంబా? యూరకే నిన్ను స, మ్మోదా
స్వాంతక నిర్మలాత్మ గనకేమోహాంధుఁడై తేహరీ.

ఉ. రామ యిదేమిరా నిరపరాధిని నన్నిటువీడితేని
నే, నేమియుఁ జేయువాఁడ దయయెయ్యెడ
కేఁగెఁ గరి న్విభీషణు, న్గోమలి యైనద్రౌపదిని
గూరిమి బ్రోవఁగ నేఁగి యయ్యెడ, న్బ్రేమను
నుండెనో మలపవేమిర శ్రీ... 39

ఉ. అన్నను బాసివచ్చి శరణన్నను నాదనుజేశుత
మ్ముని, న్నన్నఁ జేసి రమ్మనుచు మానుగ దానవ
రాజ్యలక్ష్మికిన్, జెన్నుదలిర్ప ర్హాజుగను జేసియు
వైరములెన్న కెంతయున్, దిన్నగఁ బ్రోచితీవు
దయదెల్పుచు శ్రీ... 40

మ. వసుదేవాత్మజ వారిజాక్ష విను నావార్తల్ మ
హావాంఛతో, వసుధామండలిలో నవారిత
ములై వాక్రుచ్చఁగ రాని బ, ల్దోసఁగుల్ చేసి
తినంచు వీడకుము జేదోయొగ్గి నిన్వేఁడితిన్,
వసుధాపుత్రికళత్ర బ్రోవు నను నిష్పాపున్
రమానాయకా. 41

చ. ఇనకులనాథ నామనవి యేర్పడ నీకును విన్నవిం
చెదన్, జననము నొందుటే మొదలు సల్పితి
నెంచఁగరానిదోసముల్, వనజభవాండమందుఁ

గలవారలలో ననుబోలుదీనుఁ డే, మనుజుఁడు
లేఁడు బ్రోవు నృపమండన శ్రీ... 42

శా. రారా! రాజకులప్రదీప రఘువర్యా వేగ రక్షిం
పరా, ఘోరంబైనభవాబ్ధిమధ్యమున మున్కల్
సల్పి భీతి న్మహా, దారంబౌ భవదంఘ్రినావికుని
చెంతం జేరితిన్ శ్రీహరీ, నేరం బెన్నక బ్రోవఁగాఁ
దగు జగన్నేతా రమానాయకా శ్రీ 43

ఉ. ఘోరపరేతరాజభటకోటులశిక్షలు విన్నభీతిచే,
సారసనేత్ర నీచరణసారసయుగ్మము చెంతఁ జే
రితిన్, సారవిహీనసంసృతివిషాదతరంగములందు
నన్ను నే, భారము జెంద నీకు కృప భాసిల శ్రీ
రమణీమనోహరా 44

ఉ. అంచితమైన నీసొబఁగు లాదరణాధికమైన క్రీడ
లా, పంచశరార్తలైన వ్రజపల్లవపాణు లెలుంగి
యాభళీ, యంచు నుతించి యెంచిన నుదం
చితపంచమగీతి వారల, న్వంచన జేసితీవు శ్రుతి
పారగ శ్రీ... 45

ఉ. ఆదరహాస మామృదువు లావగ లానగుబాటు
మాటలా, హ్లాదముతోడ గోపికలఁ బాయఁగఁ
జాలనటంచు బల్కుల, త్యాదరత న్మనోజశర
తాపము నోర్వఁగలేనటంచు బ, ల్కాదులు బ
ల్కులెల్ల మదివాంఛలె శ్రీ... 46

మ. కరమొప్ప న్వ్రజకామినీమణులు నిష్కౌటిల్య
సంపన్నలై, వరసౌందర్యవిశేషవాంఛితలు నై
వర్ణించి యాయా నంచు నా, యరవిందాక్షులు నిన్ను
బాయకయె మోహాబ్ధి న్నిమగ్నాంగల, య్యు
రమేశా భవదంఘ్రినావికుఁ గనుంగోరే రమా
నాయకా. 47

ఉ. ఎన్నఁగ నీకు నాశబరి యొక్కడిచుట్టము కుబ్జయు
న్గుహుం, డెన్నటిబంధువు ల్దయను నేలితి వార
ల నన్నుఁగావ నీ, కెన్నఁడు రాదుగా మనసు
యేను దురాత్ముఁడ నంచు నీగతి, న్విన్నప మా
లకించకను వీడెదె శ్రీ... 48

ఉ. మండితరత్నహాటక సమంచితకుండల గండభాగ
కో,దండకళాప్రచండ భుజతాండవఖండన దండి
దానవా, పండితమానిహృత్కమలపంజరరంజన
మేలు చిల్కయా, ఖండలసన్నుతా దురితఖం
డన శ్రీ... 49

ఉ. శ్రీరమణీయవక్ష యదుశేఖర పాండవపక్ష ఘో
రసం,సారవిపక్ష భూరిబలసత్వనిశాచరకోటిశిక్ష
భూ, భారసురక్ష నిత్యశుభవర్ధన శ్రీహరి సార
సాక్ష నా, నేరము సైఁపుమయ్య రిపునిగ్రహ
శ్రీ... 50

ఉ. సారములేని సంసరణసాగరమందు మునుంగు
చు న్మహో, దారదురాఘమత్తగజతండమహాప
దల్ గృశింపుచున్, నేరరు నీదునామసుధ
నేర్పుగఁ బానముసేయ లోకులు, న్వార లెఱుం
గ రీమహిమ వజ్రము శ్రీ... 51

ఉ. రంగ సమస్తపక్షికులరాజతురంగ రమామనోబ్జ
సా, రంగ పురారికార్ముకవిరాజితభంగ ఘనాఘ
నాంగ నిస్సంగ దయాంతరంగ బలసత్వపరాక్ర
మపాదగంగ నీ, మంగళమూర్తిఁ జూపు నృపు
మండన శ్రీ... 52

ఉ. సారము నీపదాబ్జఘనసారససంజనితామృతంబు
నిస్సారము శర్కరాదిఘృతసర్వఫలంబుల మేలు
దాని వే, సారక సంతతంబు మది సన్నుతిఁ జేయు
చు జుట్టుజుట్టుకున్, సార మెఱింగి గ్రోలెదను జ
క్కన శ్రీ... 53

చ. కమలదళాక్ష నీమహిమ గానరుగా భువి మూ
ఢమానవుల్, అమితభవాది రోగవిలయాపద
లొందెడువేళ శ్రీహరీ, సుమశరుగన్నతండ్రి ద
యఁ జూడుమటంచు భజించునంత నే, శ్రమ
లు హరింప లక్ష్మణుని సయ్యనగూడుకవచ్చి బ్రో
వవే,సమదయభక్తకోటులను జక్కన శ్రీ...54

చ. అతిమధురంబు పాలును గుడాదులు ఖర్జుర
పంచదారలున్, హితవులటంచు మూఢజన మె
చ్చుగ నందురు నంతె కాని వే,చతురత మాధురీమ
హిమ సంవృతతారకనామస్వాదుకే, జత నిలఁ
జెప్ప నేది ఘనసారము శ్రీ... 55

ఉ. దానము లెన్నియైన వరదాయక నన్నము దాన
మియ్యఁగా, దానికిఁ దుల్య మేది విను తద్విధిఁ
గాననిమాడ్కి దేవ నీ, మానితనామసంస్మరణ
మందు శతాంశము బోల వెవ్వియున్, గాన రిఁ
కేమనందు ధర కష్టులు శ్రీ... 56

ఉ. సారము మేలు సుధామధురసాగరపూరము భక్త
లోకమం, దారము ఘోరపాతకవితానవిదూ
రము సర్వలోకవి, స్తారము పుణ్యసారము విపా
దపిశాచమదాపహారము, న్వారక విష్ణునామపద
వర్గము శ్రీ... 57

ఉ. చేరితి నీపదాబ్జములు శ్రీరమణీహృదయాబ్జపంజ
రా, దూరితి నిన్ను ప్రేమఖరదూషణకాననదాన
వాంతకా, మీఱితి నీదునామసుధ మేలు భుజిం
చి పరేతరాజును, న్నేరిర నీకు సాటి జగ మే
లెడు శ్రీ... 58

ఉ. పాపము ద్రుంచవేల నతిపామరుఁడంచుఁ దలం
చవనేల నీ, కోప మడంచ వేల మదిఁ గోరినకో

ర్కెలొసంగ వేల నీ, రూపము జూపవేల కడు
రూఢిగ నమ్మితి నిన్ను నింక నా, పాపము లెంచ
నేమిపని భవ్యుఁడ శ్రీ... 59

చ. తగెనట కాళియాహిరిపు తమ్ముఁడు వారిధి కుబ్జ
కృష్ణయు, న్నగువ లనేకులుం దనుజమర్దన నేతగ
నాయనుగ్రహిం, పఁగ ఖగరాజవాహ నును
పాపులకంటెను ద్రోహినయ్య నీ, కగు నగు
నన్నుఁ బ్రోవ విడనాడక శ్రీ... 60

చ. శబరి భుజించి పండు లిడ నయ్యన గ్రోలి మహా
ముదంబుతోఁ, బ్రబలసుఖోన్నతుల్ జెలఁగి ప్రా
భవము న్గల నీపురంబులో, నబలలతోడుత న్గలసి
యాడఁగఁ జేసితి వంతదానినీ, సొబఁగుకు నాకు
నేమొసఁగఁ జొప్పడు దెల్పు దయాపయోనిధీ,
సబబిది రామనామగుణసత్తమ శ్రీ... 61

చ. వనచరుఁ డేఁగి లంకఁగలవారలఁ గొట్టి పురంబు
గాల్వఁగా, దనరుట వింత నీదయ సుధారసవృష్టి
బలంబొ జానకీ, వనిత తపోఘనంబొ యది పా
ల్పడెఁగా యికఁ గ్రోఁతియెంత యే,మనియెదో
దీనికి న్విధము మాధవ శ్రీ... 62

చ. నిను నుతియింప నేర్పుగన నేరనివిద్య ధరామరా
ళినిం, దనుపఁగ లేనిసంపదలు తల్లిని దండ్రిని వీడు
పుత్రుఁడు, న్నెనయఁగ మాను వారినిధినీరము

రోగములంచు నెన్నెదన్, వనజదళాక్ష నామ
దిని వాసిగ శ్రీ... 63

చ. కలిగినభాగ్యము న్గుడువఁ గాననివాఁడు సమస్త
ధర్మముల్, దెలిసి పరోపకారములఁ దెల్పనివాఁ
డు దినంబునర్థికిన్, గలిగినకొద్ది నివ్వకయె కారు
లుపల్కెడువాఁడు నిన్నుఁ దాఁ, బలుకనివాఁడు
ధాత్రిఁ బలుపాపుఁడు వ్యాధికరుండటంచు నేఁ,
దలఁచెద నాపయిం దలఁపుఁ దప్పకు శ్రీ... 64

ఉ. కుండలిరాజుపైనను బరుండెడు భండనభీమ సం
తతా, ఖండలసన్నుతాంఘ్రిపదకంజలి శేష వికుం
ఠధామ బ్ర, హ్మాండకటాహరక్షణ ధురంధర పం
డితరాజకంధరా, దండిగ బ్రోవునన్ను దయ
దప్పకు శ్రీ... 65

ఉ. అంకిలియైన ఘోరదురితాటవినిం జనియించు
బాములన్, శృంఖల సంకటంబులును జిందరవం
దరఁజేయ భీతిచే, శంకరమిత్ర నాదురితసంకట
ముల్ దెగద్రుంచుమంచు నీ, కింకఁ గరంబులొ
గ్గితిని యేలుము శ్రీ... 66

ఉ. భూరిగుణాఢ్య రాజకులపుంగవ సంగరరంగభీమ
ఘో, రారివిరామ భక్తజనరాజిసుసన్నుత దివ్య
నామ నా, భారము నీవె కావఁగదె పాపుఁడనైన

సనాథనైన సం, సారమదాంధినైన మునిసన్నుత
శ్రీ... 67

ఉ. పాయెఁగదా మహాత్మ తనుప్రాయము నాయెడ
నీకు నింక లే, దాయెఁగదా కృపారసము దారు
ణకష్టజలార్ణవంబు పా, లాయెఁగదా ఘటంబు నిర
పాయసుఖంబు లోసంగ వేగ నా, నాయన రార
నన్ను విడనాడకు శ్రీ... 68

ఉ. బాలుఁడవై యశోద పరిపాలనసేయఁగ నాలగా
చి నీ, లాలకలన్ రతీపతివిలాసజలార్ణవమందుఁ
దేల్చు నీ, లీలలు చాతురీమహిమలెల్ల నుతింపఁ
జతుర్ముఖుండునుం, జాలునె మోక్షదాయి ఫణి
శాయివి శ్రీ... 69

ఉ. ఆఱుగుణంబులంచనెడు నాఘనచోరులు జ్ఞానర
త్నముల్, వారక దొంగిలింపఁ గడువాసిగ గా
చిరి నాఘటంబులో, వారలఁ బట్టనేర ననివారి
తమోహలతానుబద్ధసం, సారములోనఁ జిక్కితి
నశక్తిని శ్రీ... 70

చ. చిఱుతుకవాలము న్మిసిమిజెందినమేను సరోరు
హాక్షులన్, గరమరుదార మీనమయి గాపురు
షున్నిగమాపహారుని, న్నురుముగఁ జేసి ప్రాఁజ
దువు లొప్పఁగఁ దెచ్చి విధాతకియ్యవే, పరమ
కృపారసంబు కడుభాసిల శ్రీ... 71

చ. సురలు సురారులు న్మహిమఁ జొప్పడ క్షీరపయోధిఁ
ద్రచ్చుచో, భరమున మందరాద్రి కడువాసిదొ
లంగి మునుంగఁ గూర్మమై, సరగున నగ్గిరీంద్ర
మును జక్కఁగ నెత్తి సురాసురాదుల, నురుతుగఁ
బ్రోచితీవు కడుఁగూరిమి శ్రీ... 72

ఉ. దారుణబాహుగర్వబలదర్పితుఁ డాకనకాక్షుఁ
డంతఁ బో, ధారుణి చాఁపఁజుట్టి నతిదారుణవుం
చుఁ దలంచి వేడ్క భూ, దారపువేషివై యతని
దర్ప మడంచి ధరిత్రిఁ బ్రోవవే, భారము జెంద
కుండ నిరపాయత శ్రీ... 73

చ. బలుఁడగు రక్కసుండు తనబాలుని జాలదురంత
వేదనల్, అలసటఁ బెట్టి నాకును జనార్దనుజూపు
మటన్న ముద్దులున్, గులికెదు రత్నకంబమున
ఘోరభయంకరతీవ్రకోపివై, జలజభవాండము
ల్బ్రగడఁ జక్కఁగను న్నరసింహమూర్తివై,
వలనుగఁ జింపవే యతనివక్షము శ్రీ... 74

చ. బలిని బదత్రయంబు భువి బాగుగ దానము వేఁ
డి మాయచేఁ, జెలఁగి వటుండవై యతనిఁ జేరి
పదత్రయ మర్థిఁ గోరి భూ, వలయము నంతరిక్షము
ను వాసిగ రెండడుగుల్ ఘటించియా, వల బలి
నంటఁగట్టియు శుభావహా త్రొక్కవె భూమిక్రిం

దకున్, దలకొని యింద్రుఁ బ్రోచుటకుఁ దల్చియు
శ్రీ... 75

చ. ధరణినృపాలకోటి విదితంబుగఁ ద్రుంచి శిరఃకదం
బమున్, సురపురికేఁగుమార్గమునఁ జొప్పడు మె
ట్లొనరించి రక్తమున్, బరువడిఁ బైతృదర్పణము
భాసిలఁ జేసిన రామమూర్తి నా, తరమె నుతింప
నిన్ను వరదాయక శ్రీ... 76

చ. కదనములోనఁ గ్రూరదశకంధరుకంఠవిలుంఠనం
బుక్కై, మదవతి గోలుపోయి నిజమూరఁగ దానవ
కోట్లఁ ద్రుంచి నీ, వదను నెఱింగి రావణుని నాజిని
గూల్చి ధరాతనూజనున్, బదపడి తెచ్చినట్టి రఘు
వల్లభ శ్రీ... 77

ఉ. మక్కువతోడ గోపికల మానధనంబు హరించి
నట్టియా, చక్కనికృష్ణమూర్తి బలసత్త్వుఁడు
నీకనుజుండటంచు బెం, పెక్కిన రేవతీరమణుఁ
డీతఁడన న్బలరామమూర్తివై, నిక్కము భక్తుల
న్గరుణ నేలితి శ్రీ.. 78

ఉ. నీలగిరీంద్రశృంగము వినిర్మలగేహముగాఁగ సా
ధులన్, బాలన జేసి మూఢులను భండనవీథివధింప
నంతకు, న్గాలముగాక మీఁదనగు కాలము జూ
చుచునుండి యిప్పుడీ, కాలమునందు బౌద్ధమనఁ

గా విలసిల్లెడు నీవినోదపుఁ, లీలలు నెంచ నెవ్వ
రిలనేర్తురు శ్రీ... 79

ఉ. ఘోరకలిప్రపూర్ణమగు కుంభినిలో ఖలుల న్వ
ధించి భూ, భారమడంపఁగా హయముపై విల
సిల్లుచు మేలుకత్తినా, ఘోరమడంచి సజ్జనుల
కుం బ్రియమిచ్చెడు కల్కివేషివై, మీరెడు వే
ల్పువివేకద మేలగు శ్రీ... 80

ఉ. నీపదభక్తికిం బ్రియము నేర్పుగ నందగువాఁడు
నింద్రియ, వ్యాపకముల్ జయించు గుణవర్ధనుఁ
డార్యుఁడు నింద్రియంబులఁ, బాపక నిల్వనూ
దియు విపద్దశలు న్గనువాఁడు ధాత్రినీ, ప్రాపుకుఁ
బాత్రుఁడౌనె ఘనపావుఁడు గిల్మిషుఁడు న్దురాత్ముఁ
డుఁ, శ్రీపతి నన్ను నీకృపకుఁ జేర్పర శ్రీ... 81

చ. వరద దయానిధే దివిజవల్లభసన్నుతపాదపద్మ శ్రీ,
కర ఖగరాట్తురంగ భవకార్ముకభంగ దయాంత
రంగ నీ, సురుచిరనామసంజనితశోభనసారము
గ్రోలుదాసులఁ, బరగ భజింతు వారిపదపంకజ
రేణుకదంబధారినై, నిరతము నన్ను నీదయను
నేలర శ్రీ... 82

ఉ. వచ్చెడువారిఁ జూచి మది జాలిని నేడ్చుచుఁ దాము
జచ్చుటల్, మచ్చికఁ గానలేక తమమానినులఁ

సకలార్థసంపదల్, హెచ్చు నిజంబటంచు నిను నె
న్నఁడు వాక్కులమానసంబులఁ, బొచ్చములేని
భక్తిఁ బెనుపొంద భజింపనివారి కేగతో, చెచ్చెర
నన్ను నీకృపకుఁ జేర్పర శ్రీ... 83

ఉ. ఆలియుఁ గంతపాశము సుతాదిసుహృజ్జను లం
తఁ జూడ నా, భీలభవాటవిం దిరుగు బెంపుమృగా
వళి దీనికింతగాఁ, బాలుపడంగ నేల యని పల్క
దు నామది యేమిసేయుదుఁ, కాలము చేరు
వయ్యె ననుఁ గావవె శ్రీ... 84

ఉ. పావుఁడు వీని గాతునని భావములోఁ దలపోసి
నన్ను నే, పాపము జెందకుండ దయఁ బాలన జేసి
కృతార్థుఁ జేయునీ, ప్రాపెదఁ గోరినాఁడ నిరపాయ
దయానిధి నీకు మిక్కిలిఁ, బ్రాపెవరయ్య రక్ష
ణకు వాసిగ శ్రీ... 85

ఉ. వేడుకలుప్పతిల్ల నడువీథిని నేగడఁ గట్టి దానిపై,
నాడుదు ముజ్జగంబుల జనార్దనుతో సరిరారు దై
వముల్, చూడుఁడటంచు మేళ్లనులు జోడులు
గాడి చెలంగ నంతపూఁబోఁడులు నాట్యమాడ
గుణపూర్ణుఁడ శ్రీ... 86

ఉ. పాపపిశాచసంఘములు పాల్పడువేళ దురంత వే
దనల్, దాపురమైన వేళ భవదంఘ్రియుగంబు మదిం
దలంచినఁ, రూపరియంగఁ బోవె యవి రూఢిగ

నీమహిమేమనందు నో, భూపకులప్రదీప రఘు
పుంగవ శ్రీ... 87

ఉ. దానముసేయలేదు పరదారల వారిధనంబులం
దును, స్నానఁగలేదు వాంఛ ధనమార్జనసేయఁగ
నేర్పులేదు డెం, దాన ముదంబులేదు వరధర్మ
కథల్ వినలేదు మూఢులం, దే ననుఁజేర్చెదో
కృపను దెల్పవె శ్రీ... 88

శా. జారుండైన ధరామరావరుఁడు దుశ్చారిణ్ శు
భాకారిని, న్నారిణ్ బంచమరాలినిం దగులుకో
న్నట్టాయజామిళుని, న్నేరం బెన్నక బ్రోచితీవు
యముని న్నిందించి పుణ్యాత్మగా, నేరీ నీసరిదాత
లెన్న భువిలో నెవ్వారు శ్రీవల్లభా. 89

శా. మాయాజాలపుమోహవారినిధిలో మాబోటుల
న్ముంచియుం, ద్రోయన్నాని మహాపదల్ గుడువ
దోడ్తో కాల మెక్కించి యే, చాయంజూచిన
గానరాక భయసంజాతార్తిపాల్జేసితే, మాయం
జాలను గష్టముల్ రఘుపతీ మూఢాత్ముని బ్రో
వవే. 90

ఉ. రాఁగదవయ్య దీనుఁడను రక్షణసేయఁగదయ్య
యింక నా, కేగతి తల్లిదండ్రియును నిష్టుఁడవుం
జెలివి న్ప్రియుండవున్, భోగిపయి న్వినోదపరి

పూర్ణుఁడవై నిదురించువేళ భూ, నాగవియత్త
లంబులు జనార్దన కుక్షినినుంచి బ్రోవవే, భోగ
శరీరపుణ్య నను బ్రోవర శ్రీ... 91

ఉ. పాండవమధ్యము న్గరుణ భాసిలఁ బ్రోచెడువేడ్క
చక్రముఁన్, దండిగబట్టి యాదివిజతండము జూడ
వియన్నదీసుతున్, భండనవీథి ద్రుంపఁ జెనుపా
రెడు కోపముతోడ నేఁగ నా, ఖండలసూతి
నన్నుఁ గృపఁ గావుమటంచును వేఁడఁ బ్రోవవే,
దండిగ నీకృపారసము దప్పక శ్రీ... 92

చ. పరధనదారల న్ప్రియము భాసిలఁ గోరెడునామ
నంబనే, తరుచరుఁ డన్నచోరుని సదాభవదం
ఘ్రుల జ్ఞానరజ్జుల, న్బరువడి గట్టిపెట్టి యిది భావ్య
ముగాదని కొట్టు తిట్టు నీ, కరమర లేల పుత్రుఁడ
నిహాంబు పరంబు లొసంగు వేడుకన్, వరగుణ
నీలమేఘ రుచివైభవ శ్రీ... 93

శా. నీవే సర్వజగంబులెన్న తృణము న్నీకన్న వేలు
న్నదే, రావే కావఁగదే వరంబడిగితిన్ రక్షింప
వే బెంపవే, సోమార్కాక్షిసరోజ భక్తవరదా
సుత్రామశత్రుక్షయా, భావాతీత నుతింపనేరను
మహాపాపి న్ననుం బ్రోవవే. 94

ఉ. పూనితి నీదుచిత్రములఁ బొల్పునుతింప మహా

వినోదివే, గాని నిజస్వరూపమునఁ గానఁగరావు
వరంబులీవు నే, మానసమస్తమైనఁ గడుమాయ
లఁజుట్టిన కష్టపెట్టినం, దానవగర్వనిర్దళన తత్పర
శ్రీ... 95

ఉ. కంటి వికుంఠమందిరునిఁ గంటి ధరాత్మజఁ గంటి
లక్ష్మణున్, గంటి దినేశ్వరాత్మజునిఁ గంటి మహా
బలశాలివాయుజున్,గంటి సురేంద్రపౌత్రు వెసఁ
గంటి కలన్ హరిసేనవారలన్, మింటికిముట్టె
నాసుకృత మేమని చెప్పుదు శ్రీనివాస నీ, బంట
ను నేలుకొమ్ము కృప భాసిల శ్రీ... 96

ఉ. పారముముట్ట నిన్నెపుడుఁ బల్కఁగ నాఫణిరాజు
శక్యమా, నేరిచి పల్క నేననఁగ నీమహనీయవి
లాససంపదల్, ఆరయనెంతవాఁడ ఘనకార్యము
గాదు గదయ్య నిన్ను నే, గోరెదభీష్టసిద్ధికిని
గూరిమి శ్రీ... 97

చ. అగణితపూర్వజన్మ దురితాంబుధిసంభవవీచులం
దుఁ ద్రో, వగపడ నీఁద లేక భవదంఘ్రియుగంబను
నోడ జేరితిన్, దగవగు నే ననున్విడువ దాతవు
భ్రాతవు లోకనేతవున్, నగునగునయ్య భక్త
వరులందఱు మున్నెటు బ్రోచితీవా నీ, తెగువ
ఱెఱుంగనయ్య జగతీధవ శ్రీ... 98

ఉ. చక్కని రామనామజపసార మెఱుంగ సదాశివుం
డనా?, నిక్కపు నీదయారసము నేవళము న్గన
నాగరాజునా?, యిక్కడనుండెనంచుఁ బలుకేర్ప
డఁబల్క సురారిపట్టినా?, నిక్కపుమానుషాధ
ముఁడ నీచుఁడ నన్నెటుబ్రోచెదో ఘనం, బక్క
జమారభాస్కర కులాగ్రణి శ్రీ... 99

చ. అటుకులు గుప్పెడిచ్చి ధనమార్జన సేయు కుచేలుఁ
డు న్మహా, ఘుటికుఁడు నీమహామహిమ గానరు
నీవును లంచగాఁడవు, న్నెటువలె నేను నీకరుణ
యీఁగుదు లంచము బెట్టఁజాల న, న్నెటుకరు
ణింతువో నృపకులేశ్వర శ్రీ... 100

మ. వసుదేవాత్మజ వారిజాక్ష విను నావార్త ల్మహా
వాంఛతో, వసుధామండలిలో నవారితములై
వాక్రుచ్చఁగారాని బ, ల్దొసఁగుల్ జేసితినంచు
వీడకుము జేదోయొగ్గి నిన్వేఁడితిన్, వసుధాపు
త్రికళత్ర బ్రోవునను నిష్పాపున్ రమానా
యకా. 101

ఉ. రాయనఁ బాపసంఘములు రాలును గుతుని ని
ల్వాఁజాలకన్, మాయన మాయునంత ముఖ
మందుఁ జెలంగెడు వక్త్రమెల్ల నో, తోయజనా
భ మెల్లమహితో విలసిల్లెడు నీదునామమున్

బాయక నిన్భజింప నిరపాయసుఖంబు లొసంగ
మోక్షసం, ధాయినిగాదె తారకనిధానము శ్రీ.

ఉ. రక్కసిచన్నుపా ల్గుడువరాదనక న్విషమంచు
నెంచక, న్నిక్కము దానిపాపములు నీరుగఁ
బాలటుగ్రుక్కగ్రుక్కకున్, జక్కఁగఁ గ్రోలి మా
తగతి జాలెదు మోక్షమొసంగి బ్రోచు నీ, యొ
క్కువలెన్న నేర్పుగలదేరికి శ్రీ... 103

చ. దయ విడనాడ నీకు నిజధర్మమ నాదగుపూర్వ
కర్మమా, మయుని సుపుత్రి ప్రాణవిభు మర్మము
జించి హరించి వానికి, న్నయముగ మోక్షమిచ్చి
నినునమ్మినదానవుఁ డావిభీషణున్, భయముదొ
లంగనేలినది పాటియు సాటియుఁ గాదె నాకు నీ,
దయకును బాత్రుఁడ న్విడువ ధర్మమె శ్రీ...104

ఉ. తాతకుఁ దండ్రివయ్యు వినతాసుతునేలెదు రాజ
వయ్యు వి,ఖ్యాతిగ యోగిబృందముల కందఱకు
న్బరతత్వమయ్యు భూ, జాతకు నేలికయ్యు దివి
జారులనెల్ల హరింపనయ్యు నీ, ఖ్యాతి నుతింతు
నయ్యు నరకాంతక బ్రోవఁగదయ్య నమ్మితిన్,
దాతయు దైవము న్భువిని ధన్యుఁడ శ్రీ...105

ఉ. వాసిగ జానకీహృదయవారిజగంధరసంబు గ్రోలు
మే, ల్భాసురభృంగమా! పరమభక్తుల ముక్తి

నిధానమా దయన్, వాసిగనేలు నన్ను రఘు
వంశజలార్ణవసోమ రామ నీ, దాసుఁడ రాఁగ
దే దయను దప్పక శ్రీ... 106

ఉ. రాతిని నాతిఁ జేసి కరిరాజును నీపురిఁ జేరఁ జేసి
భూ, జాతకు ఘాతఁ జేసి కపిజాతి మహత్త్వము
నొందఁ జేసి దు, ర్జాతి హరింపఁ జేసి సురసన్నుతి
నొందిన రామనామ నా, పాతకముల్ హరించు
నిజభక్తుఁడ శ్రీ... 107

ఉ. రాఁగదె జానకీరమణ రాఁగదె వేగమె రాజరత్న
మా, రాఁగదె భోగిరాట్ఛయన రాఁగదె భా
స్కరవంశవర్ధనా, రాఁగదె నన్ను బ్రోవ యతి
రాజశిఖామణి పద్మలోచనా, భోగశరీర నన్గరు
ణఁ బ్రోవఁగ శ్రీ... 108

ఉ. పామరసంవృతుండనని బాములఁ బెట్టదలంచితేని
నీ, కేమియు రామిలేదు యశమెక్కువరాదు
ధనంబు బోవదిం, తేమిపనంచుఁ బూనితివె యొక్క
వదాతవు నీకుఁ బుత్త్రుఁడన్, రామ వికుంఠధామ
నృపరాజలలామ పవిత్రనామ నా, కామితమిచ్చి
బ్రోవు ఫలకారణ శ్రీ... 109

చ. గజతురగాదిసంపదలు గామినులున్ సుతబంధు
మిత్త్రులున్, నిజముగఁ గల్గి యిద్ధరణి నిత్యత కెక్కి

నవారు మున్ను నీ, భజనయొనర్చి పూర్వభవబం
ధలత ద్రెగద్రుంచి మించియున్, సుజనులనంగ
నొప్పెదరు సువ్రత శ్రీ... 110

ఉ. ఎంతరుచోగణింప ధర నేరికి శక్యము రామనామ
మున్, సంతతము న్భజించుమునిసత్తముని న్గిరి
రాజపుత్రి శ్రీ, కాంత యెఱుంగఁగాక రుచి
గాఢతరంబు మదిందలంప నే, కాంతముగాదె
యామహిమగన్గొని శ్రీ... 111

చ. పరమరహస్యమై నిజముపొల్పడక న్బహురూప
మాన్యమై, యరయఁగ శుద్ధసత్వమహిమాతిశ
యోజ్జ్వలమై వినోదమై, బరగెడు రామనామ
సుధ బ్రాతిగజుఱ్ఱెడువారికెల్లత,త్పర మరచేతిదై
ముదము పొల్పడు శ్రీ... 112

ఉ. కాకము కావు కావుమనఁగా నెపమెంచక బ్రోచి
తీవు నన్, జేకొనవేల పక్షికులశేఖరవాహన
దానికన్న నా, లోకువయేమి నిన్ను మదిలోఁ
దలపోయుటదప్ప వేఱె నా, లోకువయెంచ నేది
ధరలోపల శ్రీ... 113

చ. కరిపతి కావు కావుమనఁగా విని తత్తఱపాటుతో
డ శ్రీ, తరుణికుచద్వయంబుపయిఁ దాల్చినపైఁట
చెఱంగు వీడక, న్బరువులు వారవే తనువు భారమె

ఱుంగక యట్టినీవు నా, మొఱవినవేమి నిర్దయస
మున్నతిఁ ద్రుంపవదేమి చెప్పుమా, ఖరకరవంశజా
దురితఖండన శ్రీ... 114

చ. జలజమరందసారమును జక్కఁగ గ్రోలెడుభృంగ
రాజమున్, వలచునె కేతకీకుసుమవాసనకై భ్ర
మజెంది నెమ్మదిన్, జలజదళాక్ష నీచరణసారససా
రము గ్రోలునామనం, బిలఁగల వారివేఁడుటకు
నెట్లుసహించు దరిద్రమబ్బినన్, దలఁపవు నన్ను
బ్రోచుటకు ధన్యుఁడ శ్రీ... 115

శా. నీవే దిక్కని నీవె యెక్కువనుచు న్నీకన్న లేరం
చును, న్నే వేళ న్భవదంఘ్రియుగ్మములు నేనెంచన్
దయాశాలినై, రావేమే యినవంశవారినిధి
చంద్రా శ్రీధరా మాధవా, బ్రోవంజాలవా
మూల్యహీనమొ మహాపుణ్యాత్మ దెల్పందగున్.

మ. కలదా యీవిధమెక్కడైనఁ బలుకంగా రాద
నేవేఁడితే జలజాతాసనవాసవాదిసురలున్, జర్చిం
పరానట్టి ని, బలవిభ్రాజితచాతురీమహిమలున్
భాషింప నాశక్యమా, దలఁతు న్నామది నిన్ను నే
మరక నోధాత్రీశ శ్రీవల్లభా. 117

ఉ. దీనుల బ్రోవ భక్తులను దేజముగాఁ గడురక్షసే
యఁబె, న్గానల నాకలంబులును గాయలు దుం

పలు నిర్మలాంబువుల్, బానముసేయు మాను
లను భక్తిని యుక్తిని నేలనీకెకా, మానదు
నన్నుఁ బ్రోచు టదిమానదు శ్రీ... 118

ఉ. ఎంతని వేఁడుకొందు నిఁక నేగతి నీదుచరిత్ర మెం
తు శ్రీ, కాంతమనోబ్జపంజరశుకా కమనీయవి
లాసచంద్రికా, దంతి దురంతచింతలు విదల్చిన
శ్రీకర లోకనాయకా, పంతము కెంతవాఁడఁ
దగవా నను బ్రోవకయున్న నీకు వే, దాంతమహా
టవిం దిరుగుధన్యుఁడ శ్రీ... 119

చ. పలుకవె యెంత నేబిలుతు పాపముగాదె మహా
దరిద్రుఁడ, న్నలసితిఁ గష్టమొందితి మహాదయ
శాలివి నిన్నుఁ జూడఁగా, వలచితి నేర్చినట్లు గ
డు వర్ణనజేసితి మ్రొక్కులిడితిర్, దలఁపవి కేమి
సేతు వరదాయక శ్రీ... 120

ఉ. భాసురమైన నీదయకుఁ బాత్రుఁడఁగాన భజిం
పమాన నీ, దాసులకెల్లదాసుఁడ విధాతపితా
శ్రితపారిజాత నీ, కేసరినీవె నీకు సరినెంచ జగం
బులలేరు వేత నా, యాసలొసంగు నెమ్మనము
హాయన శ్రీ... 121

ఉ. కానరు నీమహామహిమ గానరు భక్తులఁ బూజ
సేయఁగాఁ, గానరు దుర్విచారమను గాఢపిశాచ

విదారణంబు లీ, మానవకోటు లేమనెద మాట
లమహాధులు వారినొల్ల స, మ్మానచరిత్ర నన్నుఁ
గృప మానకు శ్రీ... 122

ఉ. చాలదు భూములిచ్చినను జాలదు కన్యల నెందఱి
చ్చినన్, జాలద యన్నదానమును జాలదు
మూల్యము లెన్నియిచ్చినన్, బోలునె బాలకృ
ష్ణ యదుపుంగవ ధీనిధి రాధికాపతీ, నీలనిభాంగ
నీదయకు నీటుగ శ్రీ... 123

ఉ. జాలమిఁ కేల నాయెడ విశాలదయాపర భక్తవ
త్సలా, లాలితగానలోల గుణలాలిత సర్వజనా
నుకూల నా, పాలిటిదైవరాయ యెడబాయను
బ్రోవర మానిగేయ నీ, కేలచలంబు దాసుఁడ
ను నేలుము శ్రీ... 124

ఉ. వాసవభోగమబ్బి సుఖవార్ధిని దేలి జగంబు లేలి
న, న్నాసకు మేర లేదు ఘనమా ధనమెప్పుడు వెం
టరాదు నీ, దాసుల కివ్వఁబోదు ఫలదాయక వ
చ్చినఁబోదు వాదు లే, దోసము లేదు నాకు ఖర
దూషణకాననవీతిహోత్ర నీ, దాసుఁడ నన్ను
నేలు కృపదప్పకు శ్రీ... 125

ఉ. ఎంచితి నీచరిత్రఘనమెల్ల ఘనంబుగ భక్తకోటి
లో, మించితి నాదుపాపముల మేలు హరించి

పురాకృతంబు వే, ద్రుంచితి జానకీహృదయతో
యజతోయజమిత్ర యింక నా, కెంచ భయంబిఁ
కేల జగదీశ్వర శ్రీ... 126

ఉ. అక్కఱదీర్తువో యనుచు నాసను నీపదపంకజా
తము, న్మిక్కిలి నమ్మి నెమ్మదిని మేలుఘటింప భజిం
పుచుండ నా, కెక్కడఁగానరావో యిదియేమిర
యోరఘువీర! దెల్పు నీ, చక్కదనంబుఁ జూపు
మనసాయెను శ్రీ... 127

ఉ. మిక్కిలికానలోఁ బసులమేపుచుఁ బిల్లనగ్రోవి
యూఁదుచు, న్మక్కువ పిక్కటిల్ల వ్రజమానిను
లన్గుసుమాస్త్రబారికిం, జక్కఁగఁద్రోచి నీమహి
మ సారెకుఁ జూపుచునుండునట్టి నీ, చక్కదనం
బుఁ జూపు మనసాయెను శ్రీ... 128

ఉ. అక్కడ గోపపల్లెకడ నాడెడువేళ మహావినోది
వై, మిక్కిలి పాలువెన్నలును మెక్కుచు గోపి
కలిండ్లఁ జిక్కుచు, న్నెక్కడఁజూడ నీవెయయి నిం
దునిభాస్యలఁ గూడి యాడు నీ, చక్కదనంబుఁ
జూడ మనసాయెను శ్రీ... 129

ఉ. మక్కువ యాయశోద సుకుమారతను న్నినుఁ బే
ర్మిమీఱఁ దా, నక్కునఁజేర్చి చన్గవల నప్పుడు పా
లటుచేపనిచ్చుచున్, ముక్కున ముత్యముంచి

కడు మొక్కపుఁగస్తురిబొట్టుదిద్ది మా, రెక్కడ
లేని నిన్నుఁ దనయొక్కువప్రేమను ముద్దులాడు
నీ, చక్కదనంబుఁ జూపు మనసాయెను శ్రీ...

ఉ. చిక్కులఁ బెట్టనేల గడుఁజిక్కినన న్నలయించ
నేల నీ, యొక్కువ వీడనేల జగదీశ్వర సర్వజగం
బులందుఁ బెం, పెక్క వ్రజాంగనామణులనెల్ల
ముదంబునఁ గ్రీడదేల్చు నీ, చక్కదనంబుఁ జూపు
మనసాయెను శ్రీ... 131

ఉ. రిక్కలఱేడు కాంతిప్రసరించుముఖంబున రావి
రేకమే, లక్కజమై దివాకరనిభాంకురమై వెలుఁ
గొందఁ గన్నులన్, జక్కఁగదిద్దు కాటుకల సార
ము న్నలఘునాభలొప్పఁ బెం, పక్కజమై కురుల్భ
జమునందు వినోదముచే నటించు నీ, చక్కదనం
బుఁజూడ మనసాయెను శ్రీ... 132

ఉ. చిక్కనిపాలు ద్రావి వ్రజచేడియలిండ్ల నటించి వా
రలన్, జిక్కులఁబెట్టి భావజుని జెన్నగుఁ గ్రీడల కె
ల్లఁదార్చి నీ, మక్కువపిక్కటిల్ల సుకుమారులజారు
లఁజేసినట్టి నీ, చక్కదనంబుఁజూపు మనసాయెను శ్రీ.

ఉ. ఆలనుగాచి గోపకులయాపదలెల్లహరించి రుక్మి
ణీ, బాలికఁ బెండ్లియాడి కడుభద్రముగాఁ బది
యాఱువేల నీ, లాలకలన్వరించి పటులాలనలన్మ
రుకేళిఁదేల్చు నీ, లీలలనెంచఁజాలుటకు లేరుర శ్రీ.

ఉ. పాండవపక్షమై ప్రబలభండనవీథి మహోగ్రకా
ర్ముకో, ద్దండకళా ప్రచండభుజతాండవుఁ డాసుర
రాజపుత్త్రునిన్, దండిగ నేలి భానుసుతు దర్పమ
డంచి కురుక్షితీశ్వరున్, దండితుఁ జేసి ధర్మజుని
దర్పమెలర్పఁగ రాజుఁ జేసి పూ, దండయొసంగినట్టి
ఘనదైవమ శ్రీ... 135

శా. రావా మోమిటు జూపవా ననుదయన్ రక్షింప
వా బెంపవా, భావాతీత గుణాశ్రయా భవహ
రా భాగ్యోదయా మాధవా, కావా నాకును ద
ల్లిదండ్రి విలపైఁ గారుణ్యరత్నాకరా, నీవే
దిక్కుర నన్నుఁ బ్రోచుటకు నున్నీరేజపత్రేక్షణా.

శా. ఏవేళ న్గమనీయసుందరములై యింపొందు నీ
యంఘ్రులున్, భావంబందుననిల్పి ప్రేమలతలన్బం
ధించి పూజించియో, దేవా కావుమటన్న స
త్కారుణ వే దీపింపఁగా వచ్చినా, భావం బుల్ల
సిలంగఁ బ్రోవఁదగదా భాగ్యోదయా! శ్రీవరా.

ఉ. ఎక్కడికేగితీవొ సుత యేమిర గోపమదేభగా
మినుల్, మక్కువ వారిమానధనమంతయు నీకు
నొసంగియున్నవా, రక్కట వారిప్రాణవిభు లం
తయెఱింగిన మేలుకత్తిపై, నెక్కడుసాముగాదె
యిదియేటికిఁ బోకుమటంచుఁ బల్కు నీ, మ
క్కువతల్లియొద్ద నయమాడెడు శ్రీ... 138

ఉ. రాధ మనోరథంబు గడురంజిలఁ బుష్పశరాసనా
స్త్ర పె, న్వ్యధ లడంచి కూరిమిని వేడుకనించి గు
ణంబులెంచి యే, బాధలు జెందకుండ నిజభార్య
గనేలిన నీవిలాసలీ, లాధికమెన్న నాకు దరమా
నటె శ్రీ... 139

ఉ. రాజితకీర్తి బెంపెసఁగ రామునితమ్ముఁడవై జె
లంగి సా, త్రాజితిఁ బెండ్లియాడి కడుదారుణకర్మ
ల రాక్షసావళి, న్నాజిని గూల్చి క్రూరనరకాసురుఁ
జంపి మహావినోదవి, భ్రాజితకీర్తినొందిన శు
భావహ శ్రీ... 140

మ. కురుసేనార్ణవమధ్యమందు నృపుల న్గూల్పంగ భీ
భత్సునిన్, శరసంతానమహానుభావము వడిన్
సంధించి సారథ్యపున్, భరముందాల్చి విరోధవ
ర్గములను న్భంజించి ధర్మాత్మజున్, గరుణం బ్రోచితి
వీవె కావె ధరణి న్గంసారి శ్రీవల్లభా. 141

ఉ. గౌతమపత్ని శాపమునఁ గారడవి న్బెనుఱాయి
యైన నా, నాతిని బ్రోచె నీదుచరణాంబుజరేణుక
దంబమెల్ల నీ, ఖ్యాతి నుతింపగాదు దయఁ గావు
రమాధిప నన్ను వేగ యే, పాతకమెంచక న్బతిత
పావన శ్రీ... 142

చ. పతితులఁ బ్రోచు నీబిరుదు పాలనసేయు జగత్కు
టుంబివై, చతురతఁ జూపుచున్న గుణశాలివి

సాగరజామనోహరా, కౌతుకఁగనేల నాకిడ వి
కుంఠ కుచేలునికిచ్చి బ్రోవవే, యతులితమైన సం
పదలు నన్నియు శ్రీ... 143

ఉ. ఖాండవ మేర్చునాఁడు తనకార్ముక మెక్కిడి ఫల్గు
నుండు నా, ఖండలుఁ డంపు మేఘము లఖండమ
హానినదంబులొప్ప వే, దండకళా ప్రచండజలధా
రలునింపఁగ ద్రుంప బాణముల్, దండిగఁ బంజరం
బిడిన దానిఘనంబుగఁ జేసి బ్రోవవే, కుండలిరాజు
పాన్పుగల కోవిద శ్రీ... 144

ఉ. అండజవాహనా ప్రభులలామ జనార్దన రాజమం
డనా, పండితరక్షకా దురితపంకిలసంకట సంహారా
హారీ, దండిదొరా దశాస్యభుజతండవిఖండన మే
లుభండనా, నిండగు వేడ్క బ్రోవు దయనెమ్మిని
శ్రీ... 145

ఉ. మోదము కెల్లపాదు ధనమోహమదాంధులఁ జే
రఁబోదు నీ, పాదసరోజయుగ్మముల పంకమహా
త్త్వము నెంచరా దికే, వాదుకు మేలురాదు య
మబాధలకీడు సహింపరాదు నీ, యాదర మొక్క
టే ఘనతరా మది శ్రీ... 146

శా. కారేభూపతు లెన్నసంపదలతో గర్వించి భోగిం
చిరే, వారేశాశ్వతులయ్యిరే ధనములే వా
ర్వెంటఁబోసాగనే, యేరీ మాతమటన్న ధారు

ణిపయి న్నింపొందిరే గావున న్, మారాకారుని
నిన్నుఁ జేరవలెఁగా మార్తాండవంశ్యాగ్రణీ. 147

ఉ. తల్లికి లేనియట్టిదయ దాదికిఁగల్గునె లోకమందు
నా, తల్లివి దండ్రివి న్గురువు దాతవు దైవము నీవె
కావె యు, త్ఫుల్లసరోజనేత్ర రఘుపుంగవ నాప
యి వేగ జల్లు నీ, చల్లనిసత్కృపారససుసారము
శ్రీ... 148

ఉ. ఆఁకొని నిన్ను నేఁ బిలువ హా రఘునాయక పల్క
వేమి నీ, కేకడు మ్రొక్కి మ్రొక్కి దయకే వలప
గ్గల మెక్కియెక్కి చీ, కాకును జెందిజెంది నను
గావుమటంచును వేఁడివేఁడితే, రాక వరంబులీక
యిటురాయిడి బెట్టుట నీకు న్యాయమా, ప్రాకట
శోభనాంగ సురపాలక శ్రీ... 149

ఉ. వాకొనఁగార్చునాకు నినువర్ణనజేయుటకై త్రివి
క్రమా, రాకొమరా దినేశకులరాజశిఖామణి
రంగనాథ నీ, రాకకుఁ గోరినాఁడను నిరాకరణం
బొనరింప నింక నే, లోకువయైతినా ధరణిలోప
ల శ్రీ... 150

ఉ. నీలఘనాభమూర్తి దయ నేలుమటంచు భజింప
నింక నీ, జాలము లేలనయ్య దయశాలివి నీవుగద
య్య శ్రీసతీ, లోలుఁడవయ్య నాదుమదిలోపల

నిన్నెడఁబాయనయ్య యే, మూలనునుంటివయ్య
ధనమూలముగాదె జగమ్ము గావునన్, జాలధ
నంబు లియ్యవలెఁ జక్కని శ్రీ... 151

ఉ. నాకము జూరఁగొన్న సురనాయకుపీఠము నెక్కి
యున్న భూ, లోకము నేలుకొన్న ఫణిలోకము
పాలనసేయుచున్న నీ, లోకముసాటియౌనె ము
నిలోకము దీనినెఱింగి కాదె యీ, లోకము లెల్ల
వీడి నిను లోఁ దలపోయుచు మేటిరైయెననీ, లోక
మె జేరఁగోరెదరు లోలత శ్రీ... 152

ఉ. ఏమిర మాయ యీజగము లేమిర నీదువిలాస
మేమిరా, పామర మెంతరా తనువుబాసియుఁ
బ్రాణముబోవుటెంతరా, యేమియు రాదురా
యితరులెవ్వరు నింతఘటింపనేర్తురా, యోమహా
నీయమూర్తి తగవో నగవో యిదిదెల్పు నాకుఁ
బె, న్నాభములకోర్వఁజాల కులపావన శ్రీ...153

ఉ. కల్లరిమానవాధముల గ్రాసముకై కడు వేడ లేక
బె, న్నల్లడినొంది నామదిని మాధవ నీపదపంకజా
తముల్, జల్లగఁజేరి కావుమన సాగరజాహృద
యేశ యింక నీ, కల్లలు మాని బ్రోవ నిదె
కాలము శ్రీ... 154

మ. వయసెల్లం దిగనాడి వచ్చె ముదిమి న్వర్ధంబుగో

పెట్టినన్, దయలేదాయెఁ గదే విధాతృజనకా
దారిద్ర్యపుంభూతమే, భయముం జేయుచునుం
డె నింక నెవరే భారంబు వే బాపవే, జయసంధా
నకరా ధరాసుతవరా శంభుప్రియా మావరా.

ఉ. ఓపరమాత్మ నీకు శరణో శరదిందునిభాస్య సద్య
శో, దీపిత నీరజాప్తకులదీపక దీనజనాళిప్రాపకా,
తాపనముఖ్యహృత్కమలధామ జగన్నుతనామ
నీకు నీ, ప్రాపెధనంబు బ్రోవు నిరపాయత శ్రీ.

ఉ. శ్రీకరమై రమామణివశీకరమై నిగమార్థసారమై,
ప్రాకటరక్తపద్మనిభ భాసురమై మృదుసారపూర
మై, లోకము లెల్లనిండి మునిలోకమనోహరమైన
నీదుసు, శ్రీకరపాదపద్మములు జేరితి శ్రీ...157

చ. అగునని చేసితీవా జగమంతయు నీమహానీయమా
యచేఁ, బగలును రేయటంచు నొకభానుఁడె
యొక్కఁడె చంద్రుఁడంచు నో, యగమె ఘనంబ
టంచుఁ బలునంచలు లో వెలుగొందునంచు నీ,
సొగసు నిదేయటంచు బహుచోద్యమె నీకుధనం
బటంచు నీ, పగిదియు నీకె నీకె తగు భవ్యుఁడ. శ్రీ.

ఉ. నాయెడ మాయమాను కడు నమ్మితి నీపదపంకజా
తముల్, బాయను మాయఁ జేసినను భాగ్యమొ
సంగిన వేలుజేసినన్, దోయజసంభవాది సురతో
షితతోయజనాభ ద్రోయవే, త్రోయఁగరాని

నాదురితతోయధివీచుల త్రోపులెల్ల నో, నాయన
నీకుమారుఁడ జనార్దన శ్రీ... 159

శా. ఓహో రాఘవ యోమహావిభవ యోహోహో
రమానాయకా, యోహో దీనదయాపరా నను
గృప న్నొప్పొప్పఁగాఁ బ్రోచి యీ, గ్రాహంబు
న్బరిమార్పుమన్న కరినిం గారుణ్య మేపార నా,
దాహంబార్పను వేగ నా మకరినిం దండింపవే
వేడుక, న్నాహా నీమహిమెన్న నెన్నఁడగుదివ్యా
బ్రోవవే నన్గృపన్. 160

చ. రవికులవార్ధి కెల్ల నుడు రాజు జగంబులు పావనం
బుగా, సవినయ మొప్పఁ జేయ వికచాంబుజనేత్రుఁ
డు దానసత్కళా, ప్రవిమలకీర్తికాంతకును బ్రాణ
విభుండు ఘనుండు రాముఁడీ, భువినని నమ్మి
కొల్చు మదిపుణ్యుఁడు శ్రీ... 161

ఉ. కావుమటంచు నీచరణకంజము కంజలిఁ జేసి వేఁడి
తే, దేవ మదీయవాంఛితముఁ దీర్చి ముదంబునఁ
జేర్చి నిత్యసం, భావితబుద్ధినిచ్చి ధనభారములిచ్చి
వరంబులిచ్చి నీ, సేవయొసంగి బ్రోవు నృపశేఖర
శ్రీ... 162

ఉ. రేపును మాపు నీచరణరేణుకదంబము నాశిరం
బుపై, స్థాపనఁజేసి నాదురితతాపదవానలకీలలా

ర్చి నీ, రూపము నాకలగ్గని నిరూఢిగ నిన్ను భజిం
పుచుంటి నో, పాపలతాలవిత్ర ఘనపండిత శ్రీ

ఉ. ఆసలుగోసి జ్ఞానమణిహారము నేసి భవాబ్ధినీదున
భ్యాసముబాసి నీదుపదభక్తుల పాదసరోజయు
గ్మముఁ, డాసి సుబుద్ధిఁ జేసి కడుడస్సినమేనున
భూతిబూసి నీ, కోసముకోర్కెఁ జేసిన వికుంఠపు
రంబు లభింపకుండునే, భాసురకీర్తిహార రఘువ
ల్లభ శ్రీ... 164

ఉ. వాసనగల్గుపువ్వు గడుభక్తిమెలంగెడుభార్య ని
త్య మ, భ్యాసముతోడివిద్య హరివర్ణనఁ జేయుది
నంబు సత్యముఁ, భాసిలుపల్కు దానగుణభా
సురుఁడైననరుండు కీర్తిచే, భాసిలుగాని తక్కినవి
భాసిలనేరవుగాదె చూడ నీ, దాసులలోన నే
నొకఁడ ధన్యుఁడ శ్రీ... 165

ఉ. ఆపదకైనబంధువుఁడు నాజ్ఞకుమీఱనియట్టిపుత్రుఁ
డుఁ, గోపములేనితాపసియుఁ గోర్కెలొసంగి
న రాజవర్యుఁడుఁ, రూపముగల్గుకాంత తనలో
పలిదైవము కాంచు భక్తుఁడు, న్నేపగుగాని భ
క్తిగుణహీనున కెట్లులభించు నన్నియుఁ, బాప
ము లబ్బు కష్టములు పాల్పడు శ్రీ... 166

ఉ. యాతన లేనిజీవనము నార్యులు మెచ్చని యట్టిప

ల్కులుఁ, భూతదయాపరత్వమును బోధ లెఱిం
గినమానసంబు వి, ఖ్యాతినిఁ గొన్న సూనుఁడు
ప్రకాశమునొంది వెలుంగువిద్య నీ, చేతను మె
చ్చుభక్తి నినుఁజెందెడిదే మహనీయ ధ్యానముల్,
భూతలనాథ శౌరి సురపూజిత శ్రీ... 167

ఉ. అంగన లేనియిల్లు కుసుమాయుధు క్రీడలు లేనిప్రా
యముఁ, సంగరరంగమందుఁ గడుసత్వము జా
లనియట్టి శౌర్యముఁ, రంగు లెఱుంగనట్టి సతి
రాజ్యవిహీనతనొందురాజు నీ, మంగళమూర్తి
గన్గొనని మానవుఁడుఁ వృథఁజెందు నింతెయా,
యంగజుఁ గన్నతండ్రి వినుమా యిది శ్రీ...168

ఉ. దానము లేనికంకణము ధర్మ మెఱుంగనియట్టితీర్పు
సం, ధానము లేని నేర్పు తనదాయల నర్థుల దల్లిదం
డ్రులఁ, దీనత సేయుకల్మి కడుధీరత లేనిరణంబు లి
ట్టివే, పూనినవాఁడు కీర్తిసతిభోగము బాగుగఁ
గానఁ నేర్చునే, దీనతనొందుఁగాని జగదీశ్వర శ్రీ.

ఉ. కానని వాఁడు భోగములు గానని భంగి సమస్తక
ర్మముల్, బూనినఁ బూనకున్న నినుబుద్ధి నెఱుం
గనివాఁడు నంధుఁడే, గాని సుపుణ్యుఁడౌనె యిది
గాదనఁగా నెపమేమిగల్గు డెం, దానను నిశ్చయిం
చు వరదాయక శ్రీ... 170

చ. నుతి నినుఁజేయువారలను నొప్పుగ నేలెదొ సే
యనేరకఁ, బ్రతికినవారిబాములకుఁ బొల్పడఁజే
తువొ యిట్టిదానికే, పతితులఁ బ్రోచునీబిరుదు
పాటి నటింపదు రాత్రి గావునఁ, జతురము గాదు
యివ్విధముసల్పుట శ్రీ... 171

చ. అడవులఁ గొండలంబడిననాకలముఁ దినుజంతుజా
లముఁ, బడిబడి నిన్ను నేనుతులు భాసిలఁజేసెను
వాని బ్రోవవా, బుడబుడమాట లేమిటికి భూరిగు
ణాఢ్య సనాథజీవులఁ, దడయక బ్రోచుటే బిరు
దుఁ దాల్చుట శ్రీ... 172

చ. మునులును వృక్షమూలములముక్కులుమూసుక
సంతతంబు హ్రూం, ద్వనజములందు నీమహిమ వర్ణ
నఁజేసి జపించువారలఁ, ఘనముగ బ్రోచితీవొ
జపకర్మ మెఱుంగనివారి బ్రోవవో, మనుజవరేణ్య!
నీకును సమంబు సమస్తము నెంచిచూచితే, ఘన
మును గొద్దియుం గలదె గానరు శ్రీ... 173

మ. మునిపత్నుల్ దగ నీకు నన్న మిడిన న్మోదించి మో
మాటివై, ఘనవైకుంఠపదం బొసంగితి వనంగా
విందు శాస్త్రార్థముల్, ఘనమా లంచము గ్రోలి
బ్రోచుటలు నోకంజాక్ష నా కెంతయుఁ, ధనముఁ
లేదు నొసంగ నేమిగతి రాధానాథ శ్రీవల్లభా.

శా. ఏమోకాని మొఱాలకించవిదియున్నే మోయిరా
ధాపతీ, భామారత్నము పాండవాంగన మహా
భారంబుతో నార్వ నీ, ప్రేమనోర్చి చుటకల్లలా! కు
రుసభన్ బెక్కండ్రులేరా యశో, ధామా శౌరి
గుణాభిరామ దయరాదా శ్రీమనోవల్లభా. 175

మ. పులిగోరు న్బతకంబు మధ్యమున మేల్బొల్పొం
దు హేమోజ్జ్వల, త్కలితంబౌ ఘనమేఖలావల
యముల్ గాళ్లందెలు న్మువ్వలున్, ఘలుఘల్లని
మ్రోయఁ దల్లినెదుటం గారాముశోభిల్లఁగాఁ,
జెలువుంజూపెడునీచరిత్రము మహాచిత్రంబు శ్రీ.

ఉ. ఆలనుగాచి కారడవులందు విహారముసల్పువేళ
గో, పాలురునిన్నుఁగూడి బహుభంగుల నెచ్చెలి
వంచునాడ నా, బాలురు నేతపంబులును భాసిలఁ
జేసిరొ తొల్లియెట్లు నీ, పాలవసించు సంపదలు
భాసిల శ్రీ... 177

ఉ. అక్కునఁజక్కఁజేర్చి ముదమారఁగఁ జన్గవనొక్క
నొక్కి నీ, ప్రక్కనుబవ్వళించి రసపాటికిమేటగు
మోవిగ్రోలి బెం, పెక్కినప్రేమ సూనశరు నె
క్కువ సంగరమందుఁ దేల నే, మెక్కువనోఁచె
రాధ కృపనేలను శ్రీ... 178

ఉ. అందెలు మువ్వలు న్బటురవంబులఁ బాదముల

న్నటింప మా, కందసుకందసూనములఁ గల్పిత
మాల లురంబుఁ గప్ప రా, కేందుకళాకదంబము
ముఖేందుసుబింబమునందు నందమై, విందులుసే
యు నందసతి వేడుక గాఢముగాఁగ నాడు నీ,
సుందరమందహాసమును జూపర శ్రీ... 179

శా. మందారంబులు మంచిగంధతరులు న్మాకందము
ల్గల్గు కా, ళిందీప్రాంతవనంబులో నపుడు కేళీ
గానముల్ సేయ నా, చందంబంతయు నాలకించి
మరుశస్త్రాగ్ని న్నిమగ్నాంగలై, పొందాజాలిరి ని
న్నుగోపికలు నింపొందన్ రమానాయకా.

ఉ. అంబుజనేత్ర నీదుకరుణామృతమార్జనసేయువాఁ
డు మే, లంబరహేమభూషణగజాశ్వసుకాం
తులవింతలొందియున్, పంబినవేడ్కకీర్తిసతిపా
నుపుపై వెలుగొందునయ్య నీ, లాంబుజసన్నిభా
తెలియ నానిది శ్రీ... 131

ఉ. కాననసీమ గోవులను గాచెడువేళ దవాగ్నికీల
లున్, భూనభము న్మహాభయము బొంది వెలుం
గుటఁజూచి గోపకుల్, దీనతనొంద నీవపుడు
దెప్పరమైన మహాగ్ని మ్రింగియా, దీనులఁ బ్రోవ
వే కరుణఁ దెల్పుచు శ్రీ... 182

ఉ. తల్లియు రోటఁగట్టఁ గడుతల్లడమందినరీతిఁజూపి

నీ, కల్లలు దెల్లమై జెలఁగఁ గాలమెఱింగియు
మద్దివృక్షముల్, బెల్లుగఁ గుంకుటుల్చేకలి పృథ్వి
నిగూలఁగ రోలునీడ్చవే, నల్లనిబాలకృష్ణ నిను
నమ్మితి శ్రీ... 183

ఉ. ఘోరపుపాము మ్రింగుటకుఁ గోఱలుసాచియు
నాల్గుగీట నా, భారము కోర్వలేక వ్రజబాలలు
శ్రీహరి నందనందనా,సారసనేత్ర శౌరి సురసన్ను
త కావుమటంచు వేఁడ నా, భారమడంపవే దను
జభండన దానివిదల్చి గోపకుల్, గోరినకోర్కె
దీర నృపకుంజర శ్రీ... 184

ఉ. అందము నబ్బురంబు ఫలమందుట కెల్లను నిబ్బ
రంబు గో, విందునియంఘ్రియుగ్మ మరవిందమరం
దము డెందమందు నా, నందము సందడింప రు
చి నానుచు జిహ్వకుఁ దృప్తినింప మేల్, జెందఁగఁ
గ్రోల గోరికలు చెందవె శ్రీ... 185

ఉ. లేదని భక్తు లెంతకడు లేమిని వేఁడిన వారికియ్యఁ
గా, రాదను దుర్నయప్రజలరాయిడిబాపి ధనం
బులిత్తు నీ, దేదయ యింతెకాని మఱియొందుకు
మాయలు యెంత వేఁడిన, నోబ్రదు పురాకృతం
బు ఘనపుణ్యుఁడ శ్రీ... 186

ఉ. స్నానము సేయలేను కడుసంధ్యజపంబులు బూన
లేను నీ, మానితరామనామఘనమంత్రములన్ని

వచింపలేను బ, ల్దీనుఁడ మూఢుఁడన్ జడుఁడ
దేవర నన్నెటుగాచెదో మహో, దానఘనా ద
యారసము దప్పకు శ్రీ... 187

ఉ. తప్పు లెఱుంగనయ్య దురితంబులు బాపఁగదయ్య
నాకు నీ, వప్పవు కావుమయ్య యిఁక నన్యుల వేఁ
డఁగఁజాలనయ్య నన్, దిప్పలఁ బెట్టకయ్య ఘన
దేవర నే శరణంటినయ్య యీ, చొప్పున వేఁడ
నాపయిని జొన్పవు నీదయ యేమిసేతునో, యొ
ప్పులకుప్ప యేలఁగదె యొప్పుగ శ్రీ... 188

ఉ. కప్పురగంధులైన వ్రజకాంతలు మోహలతానిబ
ద్ధలై, తప్పక మాధవీవకుళ తాలతమాలవనాం
తరంబుల, నొప్పుగ నిన్నును న్వెదకి యొక్కొ
డఁగాంచిరె నీదుమాయ నేఁ, జెప్పఁగఁజాలు
వాఁడనె విచిత్రము శ్రీ... 189

శా. బృందారణ్యమునందు వేణువు మహాప్రీతి న్వి
నోదింప నా, నందాంభోనిధి నోలలాడి నినుగాన
న్గోపకాంతామణు, ల్మందార క్రము కాది భూరు
హాముల న్నానాథుఁడేడంచు వా, రందందందఱిన
ద్గుచుం దిరుగ బ్రోవంజాలితో మావరా.

ఉ. నమ్మఁగ రాదు యెంతకఠినంబు హృదంబుజము న్మ
దంబు నీ, కమ్మి సమస్తవాంఛల విలాసములు న్వి

డజిమ్మి మాధవా, యిమ్ముగ నేలుమన్న ప్రజ
యింతులఁ గంతునిబారిఁ ద్రోచి నీ, నమ్మకముల్
దొలంగ యదునాయక వారలఁ బాసిపోవె నీ,
ముమ్మరమైనమాయలను ముంచియు శ్రీ...191

ఉ. రాదుర నీకు సత్కృప విరాజితకీర్తికళాకదంబ
బె, న్నాదుర భక్తకోటులను వాసిగఁ బ్రోవక
యున్న దోసముల్, బోదుర మేలురాదుర సు
బుద్ధినిఁ జూడర దీనియర్థము, న్నాదర మొప్ప న
న్నువిడనాడక శ్రీ... 192

చ. కఠినపుఱాయి నీహృదయకంజము కంజదళేక్ష
ణా హరే, కుటిలపుమానసంబు దగఁ గూరిచి
యెంతయులేదు నీకు నొక్కటియకదా నతుల్
దురితకర్ములు చెప్పెడిదేమి యింక నిం, తటికి
నిగర్మమూలము ప్రధానము శ్రీ... 193

శా. ఆలంచుల్ సుతులంచుఁ జుట్టములటం చాయా
సముం జెందియున్, బోలంగా భవబంధనంబనె
డు నంభోరాశిమధ్యంబునన్, గేలిన్సల్పియు వాం
ఛదీర్చుకొనంగా గెల్పొందలేనంచు బ, ల్జాలిం
బొందిన నన్నుఁ బ్రోచుటకునుం జాగేల శ్రీవల్లభా.

ఉ. పుట్టఁగ నేల యీపుటుక పుట్టినఁ బొట్టకుఁబట్టెడ
న్నమ్ముల్, నెట్టనగల్గకున్న నినునెవ్వండు దిట్టెడుఁ

యింతనాతలన్, బుట్టనె ధాత్రిలోన మఱిఁబుట్టి
నవారికినెల్ల నిట్టిదే, బుట్టదె నిన్ను దిట్టితినె భూతి
కి శ్రీ... 195

ఉ. వెన్నునుబోలు నీమనసు వేమరు ఱాయివలెం జ
లింపకే, యున్నది మున్ను నీగతిని యున్నను భక్త
లకెల్లసద్గతుల్, జెన్నుగఁగల్గుటెట్లు నిదిచెప్పుము
నాజననంబ దెట్టిదో, యిన్నిఁటికేమి నాసుకృత
మిట్టిది శ్రీ... 196

ఉ. ఖండితపాపసంఘదశకంఠవిలుంఠనచండకాండవే,
దండపతిప్రచండరిపుదర్పవిఖండన దైవరాయ
మా, ర్తాండకులప్రదీప యతిరాజశిఖామణి సత్య
రూప నీ, దండను జేరినాఁడ దయఁదప్పకు శ్రీ...

ఉ. ఖండితమూలమై పడినకారడివి న్వెసఁగాల్చు వీతి
హో, త్రుండన ఘోరపాతకవితూలమహాద్రులు
గాల్చు నీమహో, ద్దండసునామసారము విధాత
కునైన నుతింపవచ్చునా, పండితరక్షకా దనుజభం
డన శ్రీ... 198

చ. త్రిగుణములందు సత్వమయ తేజము నీమహనీయ
రూపముల్, బగలును రేయియొక్కగతి బ్రహ్మా
మయోజ్జ్వలమై వెలుంగు నీ, తొగలహితుండు
భాస్కరుడు తోయధులేదు కులాద్రులేదును,న్ని

గమములాది సర్వమును నీవెఘనంబును లేమినీ
వె నీ, సుగుణము లెన్న నాతరమె సువ్రత శ్రీ...

ఉ. పూసల దారమున్బలెను భోగిశయాన సమస్త
లోకముల్, వాసిగఁ గర్మసూత్రమున వ్రాలగఁ
గట్టియుఁ గర్మసాక్షివై, భాసురమాయచే నటుని
భంగి విలాసముఁ జూపునీకు నే, దాసుఁడ నేలు
కో దయను దప్పక శ్రీ... 200

ఉ. వేయననేల నీకుఁదగ వేభవతోయధినీద లేకయో,
నాయన నాయనా కడు ననాథను రక్షణ సేయుమ
న్న నీ,మాయ లెకాని ప్రేమను సమర్మకమానసమొ
ప్పఁబ్రోవవే, మోయి ఘనంబటోయి ధనమూల
ము నీజగమోయి వేగరా, వోయి వరంబులియ్య
దగవోయిఁక శ్రీ... 201

ఉ. ఎక్కుడఁ జెప్పవోయి ధనమెక్కడ నీఘనమెక్కడ
వో ధర, న్నొకక్కడము తానయి ధన మనేకవిధంబు
లఁ మాయలీగుచు, న్నెక్కడఁ జూచినం దనదు నె
క్కువలేర్పడి భూతలంబున, న్నెక్కడఁ గ్రీడసల్పు
నివు గానఁగ రావు ఫలంబులీవు నీ, యొక్కడఁ
జెప్పనేది ధనమేలని శ్రీ... 202

చ. ధనముఘనంబొసంగు కడుదారుణకర్మలు మాయఁ
జేయుమా, నినులభ్రమించు నేలికలనీతులు వే

హరియించు మానులన్, బనిగొను యాగముల్ఫ
లము భాసిలఁజేయును గర్త తానయై, వనజదళా
క్ష నీవు గనవత్తువా కోరినకోర్కెలిత్తువో, నిను
నిటులాడ నాకెతగు నెన్నఁగ శ్రీ... 203

ఉ. పాపములన్ హరించు నిరపాయసుఖంబు లొసం
గు ముక్తికే, ప్రాపగు సర్వజంతువులఁ బ్రాణము
గాచు సుభోగసంపదల్, యేపానగూర్చు సుంద
రముకే తనుమూలము గానిపించు నీ, వేపగిదిన్
ఘటింతు వవియొంచఁగ శ్రీ... 204

ఉ. అర్థము నిన్ను వేఁడుమని యాడెదుభక్తులపల్కు
లన్నియున్, వ్యర్థము గాఁగనంబడు నవశ్యము నర్థ
ము లోకమందు వేఁ, డర్థులకిచ్చిన న్ఘనతనార్యుల
కిచ్చిన మేలు నివ్విధిన్, సార్థకమైనదాని ఘనసత్య
మెఱుంగక వేఁడుమన్న నే, యర్థమొసంగి బ్రోచెద
వా యందఱు శ్రీ... 205

ఉ. కూటికి నేడికర్త సమకూర్పను లోకమురక్షసేయ
నా,మాటకుమాట జెప్పు నిజమా గడుదబ్బర
నాదువాక్యముల్, కోటిధనంబుగల్గునరు గొప్పఁ
గఁ జూతురు సర్వదేవతల్, మాటలకేల నీవె
యని మానుగ శ్రీ... 206

ఉ. కాంచనరూపమై ధరణిఁ గానఁగవత్తువు నన్నినిత్తు
వుర్, యెంచఁగనేల నీమహిమ లెక్కువ వేఱొక
టున్నదే ధరన్, వంచనలేల నింకఁ గడువాసిగ
నాకు ధనంబొసంగు మే, లంచితమొప్పఁజేయు
పరమార్థము శ్రీ... 207

ఉ. ఆడితి నేననేకములు నంబుజనాభ దయాబ్ధివంచు
నే, వేఁడితి బాడబానలము వేఁడిమితో సరిబోలు
కాలునిన్, జూడఁగనోడి నిన్ను వడిఁ జూప జగ
న్నుత యాశ్రయించితి, న్గూడఁగవచ్చి నాభయ
ము గూల్పర శ్రీ... 208

శా. నాఁడేనమ్మితి నిన్ను నింతదడవా నన్బ్రోవ సీతా
పతీ, కూడా రావదియేమి భూరిగుణ నీకు న్ధర్మమా
వీడనా, కేడంజూచిన లేఁడుబ్రోవనొకఁడు న్నిందీ
వరాత్మా పరుల్, జోడా నీకు సమస్తలోకముల
లో జూడంగ నీవే హరీ. 209

ఉ. లోకములోనఁ గొందఱబలుల్ నినుగానఁగనేరక
న్మహా, వ్యాకులవీచులన్గల భవార్ణవమందు ము
నుంగుచు న్వేసన్, బ్రాకృతకర్మబంధములపాల్ప
డిచచ్చుచుఁ బుట్టుచుంటయే, గాక వికుంఠమం
దిరము గల్గునె నీపదభక్తిలేనిచీ, కాకుల కా
యమాలయము గల్గక శ్రీ... 210

ఉ. వందనమయ్య రామ ఖగవాహన దైవలలామ
భక్తహృ, న్మందిరపూర్ణకామ సుకుమార దినే
శకులాబ్ధిసోమ యా, నందవిలాసధామ నృపనం
దన పండితసార్వభౌమ నా, డెందమునందు
గోర్కి వడిఁ దీర్పర శ్రీ... 211

ఉ. దాకొని రావణాసురుని దారుణపాతకదుర్విలా
సునిన్, నాకనివాసులందఱకు నాజి నశక్యుని
దుష్టముఖ్యునిన్, దేఁకువమీఱఁ ద్రుంచి రణ
ధీరతమించను నీకెగాక యీ, లోకములోన దేవ
పతిలోకములోఁ గలరే రఘూత్తమా, నీకొక
సాటి గూర్చుటకు నిత్యుఁడ శ్రీ... 212

చ. పరువడి తర్కవాదమను పారకొస న్బరతత్వ
ధారుణిన్, సరళిగఁ ద్రవ్వి కన్గొనఁగఁజాలని రామ
నిధాన మిప్పుడున్, గురుతగు భక్తినబ్బె భళి
గూడెను ముక్తిలలామపొందు నా. కరమరలేల
యింక వరదాయక శ్రీ... 213

ఉ. ఏమితపంబుఁ జేసెనొకో యొట్టిసుకర్మము లాచ
రించెనో, కోమలయైనకుబ్జ నవకోమలరూపవిలా
సమబ్బ నీ, ప్రేమకుఁజాలి లోకములఁ బేరుగనన్
రవివంశవర్ధనా, సామజసన్నుతా తెలియఁజాలను
శ్రీ... 214

చ. సురుచిరమైన నీచరణశోభన శంఖహలాదిరేఖ
లున్, బరువడి చిహ్నలై పరగు భాగ్యము
మస్తకరాజినొప్పి పెం, పరుదు ఘటించు కాళియ
ఫణావళి పుణ్యము లేమిజేసెనో, తరమె గణింప
నాఫలము ధాతకు శ్రీ... 215

ఉ. దారుణకంటకవ్రజము దట్టపుమెట్టలు చిట్టిరా
లునున్, క్రూరములైనజంతువులు కేళియొనర్చె
డుకానలోన నీ, చారుతరాంఘ్రి యుగ్మములు
జక్కఁగను న్నటియించుభాగ్యమున్, భూరిగు
ణాఢ్య యెంచగను బోలునె శ్రీ... 216

ఉ. కేలను బర్వతంబుగొని కేలియొనర్పుచు ఱాల
వృష్టి బెం, జాలము మారుతప్రభ విశాలము
లీలయుఁ దాఁకకుండ గో, పాలుర గోపికామణుల
బాలుర గోవుల గోపవృద్ధుల, న్నేలి శచీపతిన్
జగము నిందయొనర్పఁగఁ జేసినట్టి నీ, లీలలనెంచ
నాతరమె లేశము శ్రీ... 217

ఉ. పాలును వెన్న లెల్లఁ గడుపారఁగఁ గ్రోలి వ్రజాం
గనామణీ, జాలముతో రతీరమణుసంగరమందు
మహావినోదలీ, లాలసదృగ్విలాసఘనలాలితలో
లుఁడవై చెలంగు గో, పాల భజింపఁజాల నిను
భవ్యుఁడ శ్రీ... 218

ఉ. నాఁడు యశోదయొద్ద వ్రజనారులు నీసుతుఁడె
ల్లదొంగ పూ, బోఁడి మరల్పవేమియని బోటులు
సూటిగఁ బల్క నప్పుడా, జాడ యెఱింగి తల్లి
చెయిఁజాచి నినున్ దనుబట్టికొట్టఁబోఁ, జూడఁగ
భీతినొంది క్రియఁ జూచుచుఁ గొట్టకుమంచు నన్న
నీ, జాడయుఁగానరే సతులు జాణలు శ్రీ...219

చ. చెలివని పాండవేయులు నిజేశుఁడవంచును గోపి
కామణుల్, బలియుఁడవంచుఁ గౌరవులు బాలుఁ
డవంచును నందభార్యలున్, వలచితిమంచు గోపి
కలు వల్లభుఁడంచును రాధికాదులున్, దలఁచిరి
గాని యిందిరకు దాచినచుట్టమవై జగంబులున్,
గలుగఁగఁజేయుదైవమని గాంచిరె శ్రీ... 220

చ. అతిబలవంతుఁడైన వినతాత్మజునెక్కి సమస్తలో
కముల్, చతురతచే మహామహిమ జాలముచేఁ
బెనుమాయ బెంపుచే, నితరములేక యేలునిను
నేర్తురె సన్నుతిసేయ శ్రీసతీ, పతి పరమాత్మ
భవ్యగుణభాసుర శ్రీ... 221

చ. సిరికిఁ దొలంగి కారడవి సీతనుగూడి చరించుటెల్ల
నీ, ధరణి విలాసమొప్పనెకదా సరసీరుహనాభ
నీమహో,త్కరకమనీయశక్తి బలుకం దరమా

ఫణిరాజుంకైన మాావర ననుఁగావరా ధరకృపా
వర శ్రీ... 222

చ. నలినదళాక్షులంత యమునానదిలో జలకంబులా
డనై, వలువల నొడ్డుపైనిడిన వానిని జోరతఁగొం
చు నేఁగుట, ల్లలనలయందు సత్కృపవిలాసము
వెల్లడిసేయ ధాత్రి నీ, చెలిమి నుతింప నెవ్వరికిఁ
జెల్లును శ్రీ... 223

మ. కలరా దాతలు నీకు సాటిబలుకం గంజాక్షీ పాం
చాలికి, న్వలువల్విప్పఁదొడంగ భీతిపడి రావ
య్యా జగన్నాథ యీ, పలుగాకుల్ యిటుచేసి
రంచుఁ బలుక న్బాటించి రక్షించవే, వలువల్
జాలయొసంగి ప్రేమఘునముర్ వర్ధిల్ల శ్రీవల్లభా.

శా. రారా నీలఘనాఘనాంగరుచిరా రారా కృపా
సాగరా, రారా క్షీరపయోధిశేషశయనా రారా
రమావల్లభా, రారా నాకు వరంబులీయ వది
యేరా యంచు నే వేడితే, భారంబా యిదినీకు
నెంతపని నాభాగ్యంబు శ్రీవల్లభా. 225

చ. కడువడి సైకతంబున వికాసమెలర్పఁగ దార్లి
దార్లితా, నుడుతయు వార్ధికట్టపయి నొప్పుగఁ
జల్లినదానివల్లనే, పడరినవార్ధి కట్టువడె నాప
నిమెచ్చుటలెల్ల నీకు నీ, పుడమిని భక్తవత్సలతఁ

బోల్పు జెలంగనుగాదె గావున న్, దడయక నన్ను
బ్రోచుటలు దల్చర శ్రీ... 226

శా. సీతావల్లభ రామదాశరథి యక్షీణప్రభావోద
యా, భూతాత్మా కమలాలయాప్రియ మహా
పుణ్యాత్మ విద్వన్నుతా, దాతా రాఁగదవే విధా
తృజనకా దామోదరా మాధవా, చేతోమో
దమెసంగ నన్ను కరుణం జేపట్ట నోమావరా. 227

ఉ. మానితమైన నీదుసుకుమారము మాయలతా
వితానముం, గానఁగఁజాలినట్టి మునిగాని భవా
బ్జభవాదులైననుం, గానినభంగి నిన్నుఁ బొడఁ
గానఁగ వేదలోకమార్గమున్న దే, యీ నను నేలఁ
గాదనకు మీశ్వర శ్రీ... 228

ఉ. అంచను నెక్కియాడుకమలాసనుఁ డాత్మభవద్వి
లాసముర్, నెంచఁగనేరక న్భ్రమసి యేదిఁక నే
దొ యెఱుంగలేక రా, యంచపయి న్నభంబున
విహారముజేసెనుగాని మాయచే, మించిన నీమ
హామహిమ మేలుగనంగను జాలెనయ్య నే, నెం
చఁగ నెంతవాఁడ దయనేలర శ్రీ... 229

చ. నిరతము షడ్వికారములు నిర్మలమామకమాన
సంబనే, తరువున నాశ్రయించి నిజధర్మము చేఁ
బెనుపొందనీక తా, మురువడి దానిఁబట్టుకొని

యూపుచు నేపుచునుండు నిత్యముఁ, గురుతు
లెఱుంగనీవు నినుగోరి భజింపఁగనీయ వింకనే,
వరవున వానిగెల్తు మునివందిత శ్రీ... 230

చ. వరద జగత్త్రయంబులును వర్ణనసేయఁగఁ దెచ్చె
నీశరం, బరుదగు వీచికానిచయ మభ్రపదంబున
నంటి నాదవి, స్ఫురితమహోగ్రతీవ్రము నభో
మణిమండల మాక్రమించు భా, సురజలరాశి
నెల్లఁ గడుచోద్యపురూపునిఁ జేసి దానిభీ, కరము
నుతింప నేరికిని గాదుర శ్రీ... 231

ఉ. వారిధి గట్టుఁ గట్టఁ గపివల్లభుసేనలు లంకముట్టె
దు, ర్వారపరాక్రమస్ఫురణరంజిల దాని నతిక్ర
మింపరే, వారి సబాంధవంబుగను బట్టి శిరం
బులుగొట్టి కీర్తిబెం, పార ధరిత్రినించుటకు నా
రయ నీకగుఁగాక నెవ్వరీ, ధారుణి శక్తులై దనరు
ధన్యులు శ్రీ... 232

చ. అరయఁగ నీవు విక్రమకళానిధివై ఖరదూషణా
దులఁ, దురమునఁ దాటకం దునుమ ధూర్జటివి
ల్దెగఁ ద్రుంప జానకిఁ, బరిణయమొంద లోక
ములు పావనమందఁగఁ జేయనేకదా, వరద వికుం
ఠముఁ విడిచి వచ్చుట శ్రీ... 233

ఉ. వాసిగ నీకు భద్రగిరివాసము భూసుత భార్య
తమ్ముఁడే, దాసుఁడు గౌతమీనది నిధానము
నిత్యము భక్తవర్యులుఁ,దాసినచుట్టముల్ గలిగి
దానగుణంబులఁ బెంపునొందు నీ, భాసురనామ
కీర్తనలు భాగ్యముగా దెవచించువారికిఁ, నీసరి
నీకు సాటిగను నెన్నఁగ శ్రీ... 234

శా. నన్నా కన్నడసేయ రాజసముఁగ నానాయనా
మేలు నీ, కున్న న్భక్తులలోన నేనొకఁడనా యు
ర్విఁ దురాత్ముండనా, పన్నా నేకశరణ్యా నీకుఁదగ
వా ప్రారబ్ధమా వోయినా, యన్నా దీనతమాన్ని
బ్రోవదగవే హా దేవరా మావరా. 235

ఉ. కాదుర యింతనిర్దయకుఁ గాలము భక్తుల కెల్ల
నియ్యఁగా, రాదుర నీగృహంబున విరాజితమై
పెనుపొందు శ్రీసతీ, లేదుర నిన్ను బాయక నె
రేబగలుఁ విహరించుఁగాని తాఁ, బోదుర దూర
దేశమును బ్రోవర శ్రీ... 236

ఉ. ఈతఁడుపాపుడంచు జను లెన్నఁగ నారడిగొంచు
నీమహా, ఖ్యాతిఁ దలంచి నీచరణకంజము కంజలి
యొగ్గి నామహా, పాతకముల్ హరించుమని ప్రార్థ
నఁజేసితి నీజగంబులో, దాతవు నన్ను నేలఁ దగ
దాయెనె శ్రీ... 237

చ. కలవు మహాద్భుతంబులవి కాంచనచేల భవద్వి

లాసముల్, జలరుహాగర్భుఁడైన నుతిసల్పఁగఁజా
లునె మానవాధముల్, తెలియఁగనేర్తురే మహి
మ దివ్యమునీంద్రులు కొంతకొంతయుం, బలు
కుదురయ్య భక్తి బెనుపై మది శ్రీ... 238

ఉ. కర్మఫలంబులబ్బుతుదగాచుట లేమిఘనంబు ధా
త్రిలో, నిర్మలుఁడైనభాస్కరుఁడు నిత్యముగ్రుం
కెడు మేరదప్పకన్, కర్మము ద్రుంచి మేలిడినఁ
గాదె ఘనంబు ధనంబు గీర్తియున్, ధర్మమునీకు
నీవిధము దప్పకు శ్రీ... 239

ఉ. నాతిని రావణాసురుఁ డనాథనుజేసియుఁ గొం
చుఁబోవ నీ, చేతను గాకపోయెఁగద చేసినకర్మ
ములెల్లఁద్రుంచునా, సీతపతివ్రతామహిమచేఁ
గడుభంగములేకవచ్చె నీ, ఖ్యాతికి నేమికారణ
ము కర్మముమూలము నీకు మిక్కిలా, నేతగ
నిన్ను వేఁడ ఘనమేమిర శ్రీ... 240

ఉ. కర్మము మేలుకీళ్లకును గారణమై జెలువందునీకు
నే, కర్మములేదు లోకములఁ గాల్ప నృసింహా
హారించు శంభుఁడున్, నిర్మలమైనసంపదలు నీసతి
యిచ్చును బల్కువాణి ని, ష్కర్ముఁడ వేమియిచ్చె
దవు గల్గఁగ శ్రీ... 241

ఉ. హారములేదు యెన్నఁడు విహారములేదనిచెప్ప నే
లయ్యా, కారమె లేదుసంజననకారణకర్మమెఱుంగ

వెన్నఁడున్, శూరత లేదు సుస్థిరతచొప్పు గనం
బడలేదు యింక నే, భారములేక వెల్గెదవు భాసు
రతేజ మహాబ్ధిలోపలన్, భూరివిలాససంపదలఁ
బొల్పుగ శ్రీ... 242

ఉ. బంగరుచేలగట్టి వ్రజభామలచెట్టలువట్టి వేడ్క
మీఱ, అంగఁ గురంగభృంగమణిరంగతరంగసరో
వరాళిమా, తంగవిహంగసంవృతము దావహ
పుష్పవనంబులందు నీ, రంగు జెలంగఁ గ్రీడలను
రంజిలు యాదవరాజసింహ శ్రీ,రంగపురీశ నన్నుఁ
గన రాఁగదె శ్రీ... 243

ఉ. రాఁగదె భక్తపెన్నిధి నిరాదరణంబిఁక యేల నా
కును, న్నీఁగదె భోగిరాట్ఛయన యొక్కవరైన
భవత్కటాక్షమున్, సాగినమస్కరింతు మదిసన్ను
తులెల్ల ఘటింతు నెంతు నీ, యోగము భోగరా
గముల యొప్పను శ్రీ... 244

ఉ. తప్పకు సత్యవాక్యము విధాతనుగన్న ఘనాఘ
నాంగ నీ, కొప్పునె తప్పుబల్కుటలు నుర్విని పా
పులఁ బ్రోతునంచు ము, న్నొప్పినకీర్తిఁ బోవిడువ
నొప్పునె యెప్పటికైనఁ జెప్పునా, తప్పుల నెన్నఁ
గాఁదగునె దాతవు శ్రీ... 245

ఉ. కారులు బల్కినాఁడ నని కాదుర కోపము నీకు
నెయ్యెడన్, గారులుగావు నీకరుణగన్న కుమా

రుఁడ యొట్లు బల్కిన, న్నేరములేదు భక్తజన
నీరధి దాశరథీ కృపానిధీ, వేఱుగఁ జేయబోకు
కడువెట్టిని శ్రీ... 246

చ. పలుకవు యేమిపాపమిది పంతముసేయుట కెంత
వాఁడ నీ, పలుకువినంగ భ్రాంతివలపక్షము భక్త
లలోనఁ గాడునా, పలుకవు తొల్లి ద్రౌపదికి
వారణరాజముకు న్గుచేలుకు, న్నలుకలిఁ కేల వేగ
పలుకాడర శ్రీ... 247

ఉ. పాపముగాదె నన్ను వలపక్షముసేయుట భక్తకో
టిలో, యోపరమాత్మ నీకు శరణో యని వేఁడినఁ
జూడవేమి యీ, కోపము కేమి కారణము కూటి
కెకా నిను నింత వేఁడ నా, లోపము లెన్నఁబోకు
మదిలోపల శ్రీ... 248

ఉ. పుట్టినవారలందఱును బొట్టకెకా నినువేఁడ
ధాత్రిలోఁ, బుట్టఁగనేల పుట్టి మఱి బూడిదెపా
లుగఁగాఁగనేల యే, పట్టునబుట్టలేననుచుఁ బట్టితి
నీపదపంకజాతముల్, బొట్టకుఁ బెట్టి యీపయిని
పుట్టుకమానిపి నన్నుఁ జేర్చు నీ, పట్టిని నన్ను నే
మఱక పట్టర శ్రీ... 249

ఉ. చాలుర జాలమింక వికచాబ్జదళాక్షసుభక్తరక్ష
నీ, పాలనుబడ్డనన్ను బరిపాలనసేయు మహావి
నోదలీ, లాలసదృగ్విలాస ఘనలాలితభాసరమా

విలాసగో, పాల సునందబాల ఘనపండిత శ్రీ...

శా. శౌరి న్దల్చెద నామది న్ముదముతో సత్కర్మయుక్తుం
డనై, గౌరీసన్నుత పాదపద్మయుగళు న్గాళీయద
ర్పఘ్నునిన్, సారాచారుని నీరదాభుని జగత్సం
సేవ్యమానున్ రమా, నారీ హారిగుణాకరున్
శుభకరు న్నారాయణున్ శ్రీవరున్. 251

మ. తలఁతు న్గోపకుమారు పాదజలజాతంబు న్మహాభ
క్తిస,మ్మిళితానందమనోవిలాసరతిచే మేలందగాఁ
గోరుచున్, వలపుల్ రెట్టిగొనంగ వాంఛలు
మహావర్గంబులై యొప్పము, ద్దొలుకన్ సర్వసు
ఖంబు లబ్బుననుచు న్నొప్పొప్ప శ్రీవల్లభా. 252

ఉ. ఓరిరమేశ యోవరద యోరిజనార్దన యోము
కుంద యో, హోరి మురారి చక్రధర యోఖ
గవాహన యోపరాత్పరా, యోరి మహాత్మ
యోశుభగ యోరి నను న్గృపజూచి యేలుమీ,
కారుణికాత్మ మేల్దయవికాసను శ్రీ... 253

ఉ. ఆలను గాచి గోపకులయార్తి హరింప ననేకరూ
పులై, కీలలనొప్పు వహ్నియును గిల్గొన గిటెడు
పామునున్ దయా, శాలివి గాచితీవనుచు శాస్త్ర
ములుం దగఁబల్కుచుండె నీ, పాలుర గోపబాల
నను వాసిగనేలర గానలోల నే,జాలర నిన్ను
వేఁడ పస జాలదు శ్రీ... 254

ఉ. కారణకర్తవై నిజము గానఁగనీక వికారదూర
సం, చారవిలాసమాయఘనసారముచే జగమెల్ల
గప్పుచున్, పారముముట్టనీకయతిపామరవల్లులఁ
జుట్టనేలనా, కోరికలియ్యఁగాఁదగువికుంఠుఁడ శ్రీ.

ఉ. కామినిలేనిసంపదలుకంఠవిహీనసుగానవిద్యలున్,
దామరలేనిమేల్కొలను దాతలులేని పురంబు
నీపయిన్, ప్రేమయులేనిపూజలును బెంపిలకె
క్కవు వానలేనియా, భూమినివల్లులన్బలె నభో
మణివంశజ శ్రీ... 256

ఉ. అందములొప్పు నీపదములందు జనించినగంగ
యీజగ,ద్వందితయయ్యెనాభిఘనవారిజసంభవుఁ
డీజగంబులన్, బొందుగఁజేయనేర్చె నినుబోలె
డు దైవములేఁడు చూడ నా, యందుఁ బరాకు
నీకగునె యారయ శ్రీ... 257

చ. వనితను బొందుయౌవనము వానలుగల్గిన సస్య
సంతతుల్, నినుఁగొనియాడుకావ్యములు నిర్మ
లభక్తిని నిచ్చుదానముల్, ఘనములుగానియా
విధముగానివి యేలగు మెచ్చుపద్మలో,చన విను
నీదయారసముసాటికి నెవ్వియు దూఁగు ధాత్రి
లో, ఘనగుణ నీమహాదయను గావర శ్రీ...

ఉ. కాలముచేర సంతటవికారములున్ గడుబాధ
సల్పఁ బెన్, జాలినిధాటినిం గడువఁజాలక యే

డ్చుచుఁ బ్రాణభీతిచే, లాలిత నిన్నునుం దలఁప
లక్ష్యముజాలునో జాలదో మదిన్, బోలఁగ
నాఁటివంతుకిదె బొల్పుగ నిన్భజియింతుఁ గావవే,
పాలసుఁడ న్గృపారసము భాసిల శ్రీ... 259

ఉ. తప్పదు నీప్రతిజ్ఞ కడుదారుణపాపలతావితాన
ముల్, గప్పకు గొప్పగాదు ననుఁ గాచుటకంటె
సమస్తధర్మముల్, తప్పక నీపదాంబుజసుధారస
ధారలు గ్రోలునన్నున్, దిప్పలఁ బెట్టనేల జగ
దీశ్వర శ్రీ... 260

ఉ. భారమె శ్రీసతీహృదయపంకజపంజరరామచిల్క
నే, గోరిన విచ్చి బ్రోచుట వికుంఠపురంబున కేఁ
గుత్రోవయున్, దూరమె నీపదాబ్జమును దోసిలి
యొగ్గి భజించువారి కా, భారమె యాపురంబు
వరదాయక శ్రీ... 261

ఉ. కాయమపాయమయ్యె నినుఁ గన్గొన నేరుపుజాల
దయ్యెరో, నాయన రాఁగదయ్య రఘునందన
దాసుఁడ గానటయ్య నీ, మాయలు నాయెడం
దగదు మానఁగదయ్య ననాథనయ్య నన్, బాయ
కుమయ్య భక్తజనపాలక శ్రీ... 262

ఉ. మోహినివై జగంబులను మోహమునొందఁగఁ
జేయునాడు నీ, దేహవిలాసము న్గనియు ధీరుఁ
డు మేశుఁడు మోహియై మహా, సాహసమొప్పఁ

క్రీడలను సల్పఁగఁ గోరిన వానిగూడు నీ, మో
హము కేమనందు నతిమూఢుఁడ శ్రీ... 263
ఉ. మానినివైననాఁడు నిను మానుగఁ గన్గొని
మోహబద్ధులై, దానవులందఱు న్నమృతధారలు
వీడి వివేకశూన్యులై, దీనత లేర్పడ న్మదిని ధీర
తలు న్విడిరింతెకాని నీ, మానితమాయఁ గన్గొన
సమర్థులె శ్రీ... 264
ఉ. పట్టితి నీపదాబ్జములు భానుకులేశ్వర నీదునామ
మున్, గట్టితి నోట భానుజుని గాఢపరాక్రమ
నాగవైరి ని, న్నట్టితి మోక్షకాంత మెడమానుగ
గట్టితి తాళిబొట్టు నా, పుట్టువు సార్థకంబొదవె
పుణ్యుఁడ శ్రీ... 265
ఉ. ఎట్టిది నీమహామహిమ లెవ్వరు గానఁగ నేర్చు
వారు నీ,పుట్టువు మట్టుపట్టు కడుపోకలు రాకలు
చిద్విలాసముల్, యిట్టివియంచును న్బలుక నీశుఁ
డు కంజభవుండు శేషుఁడు, న్నెట్టనఁ జాలువారె
కడునేర్పుగ శ్రీ... 266
చ. రజతగిరీశుఁడు న్నుతులు రంజిలఁజేసె విరించి
చేసెనీ, నిజసతిచేసె భారతియు నింద్రుఁడు మేనక
గార్గిపుత్రియున్, సుజనులు వేదముల్ నదులు
సూర్యుఁడు చంద్రుఁడు లోనుగా ముని, వ్రజ
ములు జేసి రెవ్వరును వాసిగఁ గాంచిరె నీమ

హత్తువా, రిజదళనేత్ర నేను గనురీతియొ శ్రీ...
ఉ. పాలసుఁడ న్మహాజడుఁడ పామరుఁడ న్నిగమార్థ
దూరుఁడన్, లాలితమైననీమహిమ లక్ష్యము నా
కెటులబ్బు నీమదిన్, జాలిని పుత్రుఁడంచు దయఁ
జాలఁగ బ్రోచుటకంటె వేఱె నే, జాలఁగ నిన్ను
బూజలిడఁజాలర శ్రీ... 268
చ. కరిపయి నెక్కువాఁడు పురి క్రంతలఁజొచ్చినరీతి
గాదె నీ, చరణసరోజయుగ్మములు సన్నుతిఁజేసిన
వారు కూటికై, నరులను వేఁడఁబోవుట దినా
ధిపవంశజ నీకు మెచ్చులా, మఱువక బ్రోవు నన్ను
గృపమానక శ్రీ... 269
చ. తురగము నెక్కి కారడవి దూరఁగవచ్చు గుహాం
తరంబులన్, దిరుగఁగవచ్చు వారినిధి దీటుగ
దాఁటఁగవచ్చుగాని నీ,పరమరహస్యమే వెలుఁగు
ప్రాభవము న్గన నెవ్వఁడోపు శ్రీ, కర కమలామ
నోహరజగన్నుత శ్రీ... 270
ఉ. ధాత లిఖించినట్టిలిపి తప్పక గొప్పగ నొప్పుజేయ
నీ, చేతనుగాదొ విశ్వమయ సేవకుఁ బ్రోవకయుం
ట నీకు వి, ఖ్యాతియొ మాయొ నేర్పొ యిదిగా
నను దెల్పర నాగతల్ప నీ, కాతఁడు గార్గిపుత్రుఁ
డె కదా యది ద్రిప్పర శ్రీ... 271
ఉ. కాశి గయా ప్రయాగములు గానఁగవచ్చు సమ

స్తవిద్యల, భ్యాసము జేసి మూల్యము లపారము
గా గణియింపవచ్చు నీ,కోసము భక్తిజేసి మదిఁ
గోరికదీరఁగ నిన్నుఁ గానఁగా, వాసియు లేదు
దీనజనవత్సల శ్రీ... 272

శా. ఏమోకాని మొఱాలకించ విదియు న్నేమోయి
శ్రీనాయకా, కామారిస్తవపాదపద్మయుగళా
కంసారి భక్తప్రియా, నామాటల్ చెవిసోఁకవా
యొనుగదా నా నేరముల్ యేమొకో,సామీ దెల్పి
యుబ్రోవఁగాఁ దగు జగత్సంసేవ్యమానోదయా.

మ. కలలోఁ దోఁచినయర్థముల్ నిజము లే కాయంబ
నాపాయమే, తెలియంజాలనిమానవుల్ తమకుఁ
బుత్రు ల్గామిను ల్బంధువుల్, కలుముల్ నిత్యమ
టంచుఁబొంగెదరు నీకల్యాణచారిత్రముల్,బలు
కన్నేరనివారి కేమిగతి సర్వాత్మా!దయందెల్పరా.

ఉ. పుత్రులు లేనివారలకుఁ బుణ్యగతు ల్పడయం
గలేదన, న్బుత్రులు లేని శ్రీశుకులు పుణ్యగతు
ల్బడయంగఁ జాలఁడా, చిత్రము నీచరిత్రములు
చెప్పఁగ నెవ్వఁడు నేర్చు నీదయే,పుత్రులు పౌత్రు
లున్ ధనము పుణ్యము శ్రీ... 275

చ. వ్రతములు చేతుమంచు నుపవాసము లుండెద
రింతె కాని మేల్, వ్రతములలోన సువ్రతము
వాసిగ నీపదపంకజాతమున్,జతురతఁ బూజసల్పి

నను సాటిరెయి దానికి నేవ్రతంబులున్, మఱిఁ
దలపోయ రీమనుజమండలి శ్రీ... 276

చ. సనకసనందనాదిమునిసత్తములెల్ల మహాత్తు నొం
దదుటల్, దనరఁగ నీపదాంబుజసుధారసధారల
మేలు గ్రోలెకా, జననము సార్థకంబొదువ జక్కఁ
గఁ జేయుట సాటిగాదె యీ, జనులకుఁ దెల్వి లే
మి నిను సయ్యనఁ జేరను భక్తికంటె వే, ఱనునొ
కటున్నదే దెలుపవే యిఁక శ్రీ... 277

ఉ. వేదములందు శాస్త్రముల విప్రులహృత్సరసీరు
హంబులన్, నాదముల న్బయోనిధుల నద్రుల
స్థావరజంగమంబుల, న్బాదుకయుండి లోకము
లు పాలనఁ జేసెదునిన్నుఁ గానదా, మోదర యొ
క్కచోట కడుమోదముతో వెదుకంగ నేల నీ,
పాదముల న్భజింతు వడిఁ బల్కర శ్రీ... 278

మ. కడుఁ బెంపారఁ గురుక్షితీశ్వరుసభ న్గంగాసుతుం
డాదివా, రెడ లేక న్గనుచుండ విశ్వమయమై యిం
పొందురూపంబుతోఁ, బొడవుం జూపవె కోపవే
గమున నీభూరిప్రతాపంబు నే, నుడువంజాలు
దునే మహాపురుషదీను న్నన్ను రక్షింపవే...279

ఉ. భద్రము నీకటంచు దయ భాసిల మారుతసూతి
చేతికిన్, ముద్రిక నిచ్చునంతట సముద్రము దాఁ
టఁగ నేమివింత సౌ, భద్రుఁడు ఘోరసంగరవిప

ద్ధశనొందియు నీల్గ వింతశే, యద్రిజసన్నుతా క
రుణ హానియొనర్చినవానిపట్ల నీ, ముద్రికకర్త
రెంటికిని ముఖ్యుఁడ శ్రీ... 280

చ. ఒకఁడు దరిద్రుఁడున్మతియు నొక్కఁడు భాగ్య
మహోదయుండున, న్నికగలఁడేధరిత్రి పరమే
శ్వరనీకరుణాకటాక్షముల్, నొకకొలఁదైన నవ్వి
ధము లొప్పును ద్రిప్పును మాయగప్పునుల్,
సకలము నీవిలాసములె సల్పును శ్రీ... 281

శా. ఆపస్తంబుఁడ మంత్రిశేఖరుఁడ గంగానాథునా
మంబుచే, భూపాలుం డననొప్పి యీశతకము
నొప్పంపొందగాఁజేసినా, ప్రాపైనట్టి ధరాసుతా
పతికి నింపారంగ నర్పించినా, పాపంబుల్ హరి
యించి బ్రోచుటకుగోపాలారమానాయకా.282

శా. నిత్యానంద నిరామయా నిరుపమా నీరేజపత్రే
క్షణా, సత్యప్రాభవ దేవకీతనయ సంసారాంధ
కంజాప్తనీ, ప్రత్యుల్లాసవిలాసభాసురముఖాబ్జం
బెప్పుడు న్గాంతునో,యత్యాసక్తిజెలంగఁ జూపు
రవివంశాధీశ శ్రీవల్లభా. 283

ఉ. రాధిక గూనలోన దధిరజ్జునకవ్వమమర్చి త్రచ్చు
చో, మాధవ నీవు గ్రేపునిడి మానినిచన్గవఁ
జూచి భ్రాంతిచే, బోధనువీడి గోపపతి బొల్పుగ
బంధమమర్చి క్షీరముల్, సాధన మొప్పఁగాఁ

బితుకు జక్కనినీనిజమూర్తిఁజూచి యా, రాధ
యు రిత్తభాండమున రాల్పదె కవ్వము చాల
మోహియై శ్రీ... 284

ఉ. నీయధరామృతంబు కడునేర్పనగ్రో లెడువేణు
వెంత తా, నేయెడజేసెనో తపము లెవ్వరుయెం
తురు దానిమేలు నా, కాయము వ్యర్థమాయె
దగకట్టఘునంబునఁ బోలదాయెనో, నాయన యేల
వయ్య విడనాడకు శ్రీ... 285

ఉ. అప్పుడు సత్యభామ విరహానల మోర్వఁగలేక
క్రోధయై, నిప్పులు రాలుకోపమున నీమహిమల్
గననేరక న్మదిన్, దప్పు లెఱుంగకన్ శిరముదన్ని
నఁ బట్టవె దానిపాదము, నొప్పులకుప్ప నీచరిత
ములెవ్వని యొన్నదరంబె యేరికో, యప్ప గుణా
లకుప్ప దయ నారయ శ్రీ... 286

మ. జలజాతప్రభవాదులైన మదిలో జర్చింపఁగారా
నినీ, బలవిభ్రాజితరూపశోభనకళల్ భావింప
నేనెంత నా, పలుకుల్ దబ్బరగాఁదలంపక దయన్
భావించి రక్షించు శ్రీ, లలనానాథ సనాథ మా
ధవ మహారాజా రమావల్లభా. 287

ఉ. మారునిఁ గన్నయట్టిసుకుమార మహారణశూర
ధీర నీ, పేరుదలంచుమాత్ర భవపీడలు బాఱవె
మేఘరాజిబె, న్మారుతవిక్రమంబున సమాగమ

మై వడి బాలుకై వడిఁ, దూరమునున్న వేఁడి
భుజదోర్బల శ్రీ... 288

ఉ. దండము నీకు భక్తఫలదాయక బాయకు లోకనా
యకా, ఖండితపాపసంఘ రిపుఖండనభండనచండ
కాండకో,దండకళాప్రవీణ భుజతాండవభాస్కర
వంశమండనా,దండిగ బ్రోవు నీకరుణఁ దప్పకు శ్రీ.

మ. కరుణాసింధుఁడ కంసమర్దనుఁడ రంగత్తుంగవీచీ
పరం, పరసౌభాగ్యనభోధునీజనితసంపత్పాదకం
జాతుఁడా, నరకంఠీరవగాత్రుఁడా వరదుఁడా
నవ్యాంబుజాతేక్షుఁడా, శరణయ్యా ధరణీసు
తాపతి మహీశా రామచంద్రప్రభో. 290

శా. మాతా రాఘవ మత్పితా రఘుపతీ మద్భ్రాత
సీతాపతీ, నాతోఁ బల్కవదేమి యిట్లుదగునా నా
మీఁద నేకోపమా, ప్రాతఃకాలదివాకరప్రభలచే
భాసిల్లునీయంఘ్రికం,జాతంబుల్ భజియింపుచుంటి
దశ వేమా బ్రోవుమా గ్రక్కునన్. 291

ఉ. కావవిదేమిరా పరమకారుణికోత్తమ దేవదేవనా,
భావము నీపదాంబుజసుపంజరమందునఁ జిక్కి భక్తి
సం, భావనమీఱ నీభజనఁ బల్కుచునుండె నిరం
తరంబున, న్నావుమటంచు మేలుపనిగాఁదగ శ్రీ.

ఉ. తారకధ్యానము న్నుతుదప్పకఁ జేతు నిరంతరంబు
దే, వావలిసన్నుతాంఘ్రిఘనవారిజ వారిచరావ

తారరా, వావరమియ్య దేవుఁడవవారితసత్కృ
ప భక్తకోటికిన్, గావున నన్ను నిత్తఱిని గావర శ్రీ.

ఉ. తారక నీదునామములు వర్ణనఁ జేసితి దీనికేమియు,
న్నేరమ నీకు భారమ వినిర్మలచుట్టరికంబు కెల్ల
నుల్, దూరమ పుత్రుఁడన్ గరుణతోఁ గనుపించు
ముదంబు బెంచినా, భారము నీకునుంచి నిరపా
యసుఖంబులో సంగి బ్రోవుమో, తారకనామ
యివ్విధము దప్పకు శ్రీ... 294

ఉ. ఆరడి బెట్టనేల మునుపాడినమాట లబద్ధమేల
నా, భారము వీడనేల మును భక్తుల బ్రోచినయె
క్కు వేదినా, నోరను నిన్నుఁ బిల్వఁ గడునొప్పు
గఁ బల్కకయున్న నీకునుం, జేరునె కీర్తి భూస్థ
లిని జిన్మయ శ్రీ... 295

ఉ. ఎంతని వేఁడుకొందు పరమేశ్వర నీముఖమైనఁ జూ
పక, న్బంతముగట్టినట్లునికి భావ్యమె భానుకుల
ప్రదీపనే, నెంతచలంబు కెంతపగ కెంతఘనంబున
కెంతగాని నీ, చెంతను జేర్చి బ్రోవు నృపశేఖర శ్రీ.

మ. తరమా నాకు సురేంద్రవందిత భవత్సంకల్పమే
రీతిదో, యరయన్నాకన నేల బ్రహ్మావశమా యా
త్మార్థమా రూపమా, వరదా యెవ్వారెఱుంగ
నేర్పరులు సర్వాత్మా మహామాయచేఁ, బరగు
న్నీమహానీయశక్తిమహిమల్ భావింప శ్రీవల్లభా.

ఉ. పంకజనాభ సర్వసురపాలక శంకరసన్నుతాంఘ్రి
మీా, నాంకసహస్రసుందర శుభావహ భక్తజనా
నుకూల నీ,కింకరులందుఁ గింకరుఁడఁ గీర్తికళాకమ
నీయమూర్తి నా,వంకకుఁ గాఁగదే శుభము వర్ధిల శ్రీ.

ఉ. కంజదళాక్ష ఘోరనరకాసురదాహ ఖగేంద్రవా
హ నీ, మంజులవాక్సుధారసము మామకకర్ణ
ములందుఁ జొన్పు నీ, రంజన బెంపు నాహృదయ
రాజితపంకజమందు నిల్పు నే, నంజలిఁ జేతు నీ
పదము లద్భుతవిక్రమశౌర్యశాలి నీ, రాంజన
మిత్తు నీకుఁ గడురంజన శ్రీ... 299

ఉ. దార నశించె వెన్కఁ దగ దాయలువృత్తిహరించి
రంత నా, గారము నొక్క విప్రునదిగాఁ దెగనమ్మితి
మున్నె నావయ,స్సారము తగ్గఁ జేరినది సారవిహీన
పుచోటు నింక నా, కేరి మహాత్మ నీపయిని నెన్నఁగ శ్రీ.

ఉ. మంగళ మిందిరాహృదయ మంజులకంజమరంద
పానసా, రంగ ఘనాఘనోజ్జ్వలవిలాసశుభావహ
పూర్ణిమాంగ యు, త్తుంగ దయాంతరంగ సుర
తోషితపాదసరోజగంగ స, న్మంగళహారతుల్గొని
సమంచితసత్కృపఁ బ్రోవు వేగ శ్రీ, రంగపురీశ
భక్తజనరక్షక శ్రీరమణీమనోహరా. 301

శ్రీరమణీమనోహరశతకము సంపూర్ణము.

చెన్నపురి : 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1927.

END OF TITLE